# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
19-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 199
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : తదియ సా.10.19 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, తె:01.47 వరకు, వర్జ్యం: ఉ.11.05-12.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.45 వరకు





వివరాలు.. 2లో

## జాబిల్లిపై తొలి ఫొటోలు..

చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్

జాబిల్లిపై ల్యాండర్ తీసిన తొలి ఫొటోలను షేర్ చేసిన ఇస్రో

# కులవృత్తులు ఆర్థికంగా ఎదగాలి





కేసీఆర్ చేతుల మీదుగా మల్కపేట జలాశయ ప్రారంభోత్సవం

మానేరు బ్రిడ్జిలో బోటు షికారు ప్రారంభించిన కేటీఆర్

సర్వాయి పాపన్న గౌడ్‌ది ఆత్మ గౌరవ పోరాటం

ఆయన స్ఫూర్తితోనే కేసీఆర్ గోల్కొండపై జెండా ఎగరేశారు

బీఆర్ఎస్ పేదల సర్కార్ : కేటీఆర్

కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

సిరిసిల్ల అంటేనే నేతన్న, గీతన్న

గొల్లకు సేఫ్టీ మోకులు అందిస్తాం: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 18 (మనం న్యూస్):**

టాటాలే కాదు.. తాతల నాటి కులవృత్తులు బాగు ఎడాలని, అన్ని వర్గాలు, కులాలు బాగుపడాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి కేటీఆర్ అన్నారు. మల్కపేట జలాశయాన్ని వచ్చే నెలలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. మల్కపేట జలాశయం నుంచి సింగసముద్రం, అక్కడి నుంచి బట్టల చెరువు మీదుగా నర్మాల డ్యామ్‌ను నింపుతామని, ఇప్పటికే నర్మాల డ్యామ్‌ను మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా నింపుతున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మానేరులో 365 రోజులు నీరు పారుతుందన్నారు. సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మానేరు బ్రిడ్జి వద్ద బోటింగ్‌ను ప్రారంభించారు. స్వయంగా బోట్‌ను నడిపారు. అలాగే బైపాస్ రోడ్డులో కొత్తగా నిర్మించిన కే కన్వెన్షన్ సెంటర్‌ను సైతం ప్రారంభించారు. ఏరియా దవాఖానాలో 40కేవీ రూఫ్‌టాప్ సోలార్ ఎలాంట్‌ను, 130 అదనపు బెడ్స్, క్యాన్సర్ బాధితుల కోసం కీమోథెరపీ డేకేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం చేశారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్ బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన పాపన్న విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ..మిగతా 2లో



## సమష్టితత్వం చాలా విలువైనది

ప్రజాస్వామిక వ్యవస్థకు పంచాయితీలే పట్టుగొమ్మలు

జిల్లాల అభివృద్ధిలో పంచాయితీ సభ్యులే కీలకం

పంచాయితీ పరిషత్ సమావేశంలో ప్రధాని మోడీ

2

## 'హెల్త్ ఎమర్జెన్సీ'ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి

2




## రాజ్యసభలో అంతా కోటీశ్వరులే

బిలియనీర్లు 12 శాతం మంది ఉన్నట్లు లెక్క

ఏపీ, తెలంగాణ నుంచి పలువురు కోటీశ్వరులు

తెలుగు రాష్ట్రాల్లో.. 18మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.9వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 :** పెద్దల సభలో బిలియనీర్లు 12 శాతం మంది ఉన్నారు. ఈ జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలే అగ్రస్థానంలో ..మిగతా 2లో



## జల విలయాన్ని 'రాష్ట్ర విపత్తు'గా ప్రకటిస్తున్నా..

భారీ వర్షాలతో రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు

కేంద్రం ఆదుకోవాలి

హిమాచల్ సీఎం

**సిమ్లా, ఆగస్టు 18 :** భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజా జల విలయాన్ని 'రాష్ట్ర విపత్తు'గా ప్రకటిస్తున్నట్లు ..మిగతా 2లో

### మంచిమాట

తప్పు చేసిన వారికి ఒక అవకాశం ఇవ్వు సరిదిద్దు కుంటారు. మోసం చేసిన వారికి మాత్రం ఎప్పుడూ నీ జీవితంలో చోటివ్వకు.

శుభోదయం

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే

బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు

దేశంలోనే బీఆర్ఎస్ అత్యంత అవినీతి పార్టీ

కేసీఆర్‌కు కొమ్ముకాస్తున్న కమ్యూనిస్టులు

బీజేపీ కార్యకర్తలను మంత్రి పువ్వాడ ఇబ్బంది పెడుతున్నారని మండిపాటు

అమిత్ షా సభను విజయవంతం చేయాలని కిషన్ రెడ్డి పిలుపు



**ఖమ్మం/సూర్యాపేట, ఆగస్టు 18 (మనం న్యూస్):** దేశంలో అత్యంత అవినీతి పార్టీ ఏదని చూస్తే.. బీఆర్ఎస్ ఉంటుందని, అబద్ధాలు, అవినీతి, మోసాలకు కేరాఫ్‌గా కల్వకుంట్ల కుటుంబం నిలుస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే ..మిగతా 2లో



## మహా యోధుడు సర్వాయి పాపన్న

బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

జయంతి సందర్భంగా స్మరించుకున్న సీఎం కేసీఆర్

సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది: సీఎం

2

## మహిళపై పోలీసుల దాడి గవర్నర్ ఆగ్రహం

బాధిత మహిళకు అండగా ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీకి గవర్నర్ సూచన



**హైదరాబాద్, ఆగస్టు 18 (మనం న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం నాడు అర్ధరాత్రి వేళ ఓ మహిళపై ఇద్దరు పోలీసులు దాష్టీకానికి దిగారు. రాత్రి 11 గంటల తర్వాత ఠాణాకు తీసుకురావడంతో పాటు, లాఠీలతో దారుణంగా కొట్టారు. ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తీవ్రంగా స్పందించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, రాచకొండ ..మిగతా 2లో



## రెండ్రోలు భారీ వర్షాలు

నేడు, రేపు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు

రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం

ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, ఆగస్టు 18 (మనం న్యూస్):** రాష్ట్రంలో శని, ఆదివారాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ బెంగాల్-ఉత్తర ఒడిశా తీరాల్లో కొనసాగుతున్నదని తెలిపింది. ఇది పశ్చిమ-వాయవ్యం దిశగా కదులుతూ రాగల 2 నుంచి 3 రోజుల్లో ఉత్తర ఒడిశా, ఉత్తర ఛత్తీస్గఢ్ మీదుగా వెళ్లే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. దిగువ స్థాయిలోని గాలులు పశ్చిమ, వాయవ్య దిశల నుంచి రాష్ట్రంలోకి ..మిగతా 2లో

## దరఖాస్తు చేసుకుంటేనే టికెట్

- టీపీసీసీ చీఫ్ రేవంత్ స్పష్టీకరణ
- సీఈసీ అభ్యర్థులను నిర్ణయిస్తుందని వెల్లడి
- గెలుపు ప్రాతిపదికనే అభ్యర్థుల ఎంపిక
- దరఖాస్తుకు నిర్ణీత రుసుము ఖరారు
- పిసిసి చీఫ్ అయినా దరఖాస్తు చేసుకోవాల్సిందే
- పార్టీ దరఖాస్తు పత్రం విడుదల
- 25 వరకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్, ఆగస్టు 18 (మనం న్యూస్):**

ఎమ్మెల్యే టికెట్ ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను తెలంగాణ కాంగ్రెస్ ప్రారంభించింది. శుక్రవారం నుంచి ఈనెల 25 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. పిసిసి చీఫ్‌తో ..మిగతా 2లో



## దరఖాస్తులు ఫుల్లు

మద్యం దుకాణాలకు చివరిరోజు భారీగా అప్లికేషన్లు

లక్ష దరఖాస్తులు దాటినట్లు అంచనా

టెండర్ల కోసం క్యూ కట్టిన కంట్రాక్టర్లు

అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో దరఖాస్తులు

కిటకిటలాడిన ఎక్సైజ్ శాఖ కార్యాలయాలు

వివరాలు.. 2లో

## కులవృత్తులు ఆర్థికంగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

పద్మనాయక కల్యాణమండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఓ కులానికో, మతానికి సంబంధించిన వారు కాదని.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మ గౌరవ పోరాటమని.. పాపన్నగౌడ్ పది మందితో పోరాటాన్ని ప్రారంభించి.. గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారన్నారు. కేసీఆర్ అదే మాదిరి పోరాటం చేసి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. గౌడ కుల సంఘ భవనానికి రెండెకరాల స్థలం, భవన నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ గ్రామంలో ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంటే ఈత, తాటి వనాలను పెంచేందుకు కేటాయిస్తామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నామన్నారు. సిరిసిల్ల గౌడన్నలకు తెలంగాణలో మొదటిసారిగా సేఫ్టీ మోకులు అందజేస్తామన్నారు. కోనసీమ, పాపికొండలను మించి సిరిసిల్ల తయారైందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెబితే సంతోషంగా అనిపించిందన్నారు. కరెంటు, సాగునీటి, తాగునీటి కష్టాలను శాశ్వత పరిష్కారం చూపామన్నారు. వెయ్యి గురుకులాలు జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయ్యాయన్నారు. రాజన్న సిరిసిల్లలోనూ నీరా కేఫ్ ఏర్పాటు చేస్తామన్నారు. సిరిసిల్ల అంటేనే నేతన్న, గీతన్న అని.. ఇద్దరికి అవినాభావ సంబంధం ఉందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సమైక్య రాష్ట్రంలో నేత, గీత కార్మికులు అష్టకష్టాలు పడ్డ నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. నాగరికత నేర్పిన వృత్తులు, కుల వృత్తులు స్వరాష్ట్రం తెలంగాణలో కులవృత్తులకు పూర్వవైభవం వచ్చిందన్నారు. సిరిసిల్లలో సర్వాయిపాపన్న విగ్రహావిష్కరణలో మంత్రి కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కల్లులో అనేక ఔషధాలు ఉన్నాయని, అందుకే అమృతం అంటారన్నారు. అనేక చోట్ల రెండు గ్లాసుల విధానం ఉన్నా.. కల్లు కాంపౌండ్‌లో రెండు గ్లాసుల పద్ధతి ఉండేది కాదన్నారు. గౌడ కులస్తులు తమ వృత్తిని గౌరవించాలని, సీఎం కేసీఆర్ అన్ని కులవృత్తులకు సమాన గౌరవం ఇచ్చి ఆదరించారన్నారు. హైదరాబాద్‌లో నీరాను విక్రయించేందుకు నీరా కేఫ్ ఏర్పాటు చేశామని, బెంజ్ కార్లలో వచ్చి ధనికులు కూడా కేఫ్‌లో నీరా తాగుతున్నారన్నారు. 70వేల గీత కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, వైన్‌షాపుల్లో 15శాతం రిజ్వేషన్లను కేటాయించారని, సమైక్య రాష్ట్రంలో జానెడు జాగా అడిగితే రూల్స్ చెప్పారని, ఇప్పుడు అన్ని కులాలకు విలువైన జాగాలు ఇచ్చారన్నారు. కేటీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. సిరిసిల్ల అంటే ఇక్కడి ప్రజలకు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా గౌరవం ఉంటుందని, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సేఫ్టీ మోకాలు త్వరలోనే అందజేస్తామన్నారు. ట్యాంక్‌బండ్‌పై రూ.3కోట్లతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వారసులుగా మేలు చేసిన వ్యక్తుల వెన్నంటే ఉంటామన్నారు. కులవృత్తుల అందరి డీఎన్ఏ ఒక్కటేనని, రాబోయే మూడేళ్లలో సినిమాలు అన్ని తెలంగాణ ప్లలెల్లోనే తీస్తారన్నారు. ఆధ్యాత్మికత, టూరిజానికి తెలంగాణ కేంద్రం బిందువు కానుందన్నారు. గౌడ జాతికి ఇప్పటికీ సీఎం కేసీఆర్ ఎంతో చేశారన్నారు. భవిష్యత్‌లో మరెంతో చేస్తారని, ఎంతో మేలు చేసిన ప్రభుత్వానికి గౌడన్నలు అండగా ఉండాలన్నారు.



## దరఖాస్తు చేసుకుంటేనే టికెట్

(మొదటిపేజీ తరువాయి)

సహా అంతా దరకాస్తు చేసుకోవాల్సిందేనని, ఎవరికీ నేరుగా టిక్కెట్ ప్రకటించే అవకాశం లేదన్నారు. గాంధీభవన్‌లో మల్లు భట్టి విక్రమార్క తదితరుల కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈమేరకు దరఖాస్తు నమూనాను రేవంత్ విడుదల చేశారు.ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు దరఖాస్తు రుసుము 25వేలుగా నిర్ణయించారు. బీసీ, ఓసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము 50వేలు. అర్జీల స్వీకరణ తర్వాత అర్హులైన వారిపై సర్వేలు చేయిస్తాం. ప్రదేశ్ ఎన్నికల కమిటీ వడపోసిన జాబితాను స్క్రీనింగ్ కమిటీకి పంపుతాం. స్క్రీనింగ్ కమిటీ తర్వాత కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతుంది. అక్కడ కూడా అభ్యర్థి ఎంపిక తేలకపోతే సీడబ్ల్యూసీకి పంపుతారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత కూడా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నమూనా దరఖాస్తును ఆన్‌లైన్‌లోనూ తీసుకోవచ్చని రేవంత్ తెలిపారు. ఈ మేరకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను టీపీసీసీ స్వీకరించనుంది. దరఖాస్తులను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గాంధీ భవన్‌లో విడుదల చేశారు. దరఖాస్తు రుసుము నాన్ రిఫండబుల్ అని.. పార్టీ కార్యక్రమాలకు ఉపయోగిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ నెల 25 తర్వాత దరఖాస్తులను స్క్రూట్రీని చేస్తామన్నారు. ప్రతీ దరఖాస్తుదారుడి బలాలు, బలహీనతలపై సర్వేలు నిర్వహిస్తామన్నారు. సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల బలాలను అంచనా వేసి స్క్రీనింగ్ కమిటీకి నివేదిక ఇస్తామని చెప్పారు. చివరిగా సెంట్రల్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థులను ఖరారు చేస్తుందని తెలిపారు. మీడియాలో అభ్యర్థులు ఖరారు అని వచ్చే వార్తలు అవాస్తవమని అన్నారు. 25 తర్వాత ఎవరైనా పార్టీలో చేరి టిక్కెట్ అడిగితే పీఏసీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా అధికారంలో లేకపోవడంతో పార్టీ నిర్వహణకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిధుల సమస్య ఏర్పడటంతో ... వినూత్న మార్గాల ద్వారా పార్టీ నేతల నుంచే నిధులు సమీకరిస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో టిక్కెట్ల కోసం దరఖాస్తులు చేసేవారి దగ్గర అప్లికేషన్ ఫీజులు వసూలు చేస్తూ వస్తున్నారు. తెలంగాణలోనూ అదే పద్ధతి పాటిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి నలుగురు ఐదుగురు నేతలు పోటీ పడుతూంటారు. టిక్కెట్ కావాలంటే దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేయడంతో అందరూ అప్లికేషన్లు కొని.. దరఖాస్తు చేసుకోవాలి. రిజర్వుడు కేటగిరి సీట్లను మినహాయించినప్పటికీ.. పార్టీకి ఈ అప్లికేషన్ల ద్వారానే ఒకటి రెండు కోట్ల వరకూ నిధులు లభిస్తాయన్న అభిప్రాయం ఉంది.

## దరఖాస్తులు ఫుల్లు

హైదరాబాద్, ఆగస్టు 18 (మనం న్యూస్): మద్యం షాపులకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. తెలంగాణ జిల్లాల్లో మద్యం షాపులను దక్కించుకునేందుకు యువకులు, మహిళలు, నేతలు, కాంట్రాక్టర్లు అనే తేడా లేకుండా మద్యం షాపుల టెండర్ల కోసం క్యూ కట్టారు. 202123 మద్యం టెండర్ల కాలపరిమితి నవంబర్‌లో ముగియనున్నది. ఈ క్రమంలో మూడునెలల ముందుగానే ప్రభుత్వం 202325 కాలపరిమితికి ఈ నెల 4 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నది. అయితే, ఆశావహులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. శుక్రవారంతో గడువు ముగియనుండడంతో చివరి రోజు పెద్ద ఎత్తున ఆశావహులు దరఖాస్తులు చేసుకునేందుకు ఎక్సైజ్ కార్యాలయాల వద్ద బారులు తీరారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు దరఖాస్తులు లక్ష దాటాయి. అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో 8వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత నల్గొండ, ఖమ్మం జిల్లాలో 6వేలకుపైగా మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్సులు జారీ చేసేందుకు ఈ నెల 3న ఎక్సైజ్‌శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న లైసెన్సులు నవంబర్ 30వ తేదీతో ముగియనున్నారు. కొత్తగా జారీ చేయనున్న లైసెన్సులు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. పాత విధానం ద్వారా ఈ సారి మద్యం దుకాణాల లైసెన్సులను ఎక్సైజ్‌శాఖ జారీ చేయనున్నది. ఇక మద్యం దుకాణాల్లో ప్రభుత్వం గౌడ కులస్తులకు 15శాతం రిజర్వేషన్లు కేటాయించగా.. ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు మరో ఐదుశాతం రిజర్వేషన్లు ఇచ్చింది. రాష్టవ్యాప్తంగా గీత కార్మికులకు 363, దళితులకు 262, గిరిజనులకు 131 కలిపి మొత్తం 756 మద్యం దుకాణాలు రిజర్వేషన్ల ప్రాతిపాదికన కేటాయించనుండగా.. మిగతా 1,864 మద్యం దుకాణాలు జనరల్ కేటగిరి కింద లైసెన్సులు జారీ చేయనున్నారు. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలు లాటరీ ద్వారా దుకాణాల లైసెన్సులను కేటాయించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4.30 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపుల కోసం 94,400 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలో సాయంత్రం 4.30 వరకు 8,110 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొదట వరసలో శంషాబాద్ ఉంది. మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణకు 18వ తేదీతో గడువు ముగిసింది. 202325 మద్యం పాలసీకి సంబంధించి ఆశావహులు తమకు నచ్చిన ప్రాంతాల్లో ఒకే షాపునకు ఎన్ని దరఖాస్తులైన దాఖలు చేసుకునే అవకాశం కల్పించారు. వేరే షాపులకు టెండర్లు వేసి ఎన్ని లైసెన్స్‌లైనా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. గడువు చివరి రోజు వరకు దరఖాస్తులు ముంచుకు వచ్చే అవకాశాలు ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్సైజ్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఒక్కో దరఖాస్తుకు రూ. 2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి దరఖాస్తుకి గతంలో మాదిరిగా రూ. 2లక్షల డీడీ తప్పనిసరిగా జత చేయాలి. ఇవి తిరిగి ఇవ్వరు.

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే

(మొదటిపేజీ తరువాయి)

పార్టీగా ప్రజలు ఈసారి బీ జేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈనెల 27న ఖమ్మంలో అమిత్ షా బహిరంగ సభ నిర్వహించనున్న ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానాన్ని కిషన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. జనసమీకరణపై ఉమ్మడి జిల్లానేతలకు దిశా నిర్దేశం చేశారు. సభా ప్రాంగణంలో, అంతకుముందు సూర్యా పేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా ప్రజల పోరాటం మరువలేనిదని, కేసీఆర్ దొంగ దీక్షను బట్టబయలు చేసింది ఇక్కడి ప్రజలేనన్నారు. అయితే, ఇక్కడ ఉన్న కమ్యూనిస్టు పార్టీలు ఓసారి కాంగ్రెస్తో, మరోసారి వేరే పార్టీతో కలిసి అస్తిత్వం కోసం పాకులాడుతుండగా, ఇప్పుడు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరిపైన పోరాటం చేయాలో విస్మరించి, వ్యక్తిగత లబ్ది కోసం బీఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్నాయని ఎద్దేవా చేశారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని తామే ఎవరిసాయం లేకుండా కడతామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఏమైందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ఓ మంత్రి కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తామని చెప్పడం, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమితో వారు కలుస్తారనడానికి నిదర్శనమన్నారు.

**సంక్షేమ పథకాలకు మూడు రోజులే గడువా?**

వైన్స్ టెండర్లకు ఎక్కువ రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం.. గృహలక్ష్మికి మాత్రం మూడు, నాలుగు రోజులే గడువు పెట్టిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ పలు రాష్ట్రాలకు వెళ్లి తన నాయకత్వంలో పనిచేస్తే అక్కడి పార్టీలకు డబ్బు ఇస్తానంటున్నందున ఇంత డబ్బు ఆయనకు ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు మాఫియాగా ఏర్పడి దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే అని.. రెండు పార్టీలు కలసేది ఖాయమని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబ పాలన పోవాలని.. ఈ తెలంగణకు పట్టిన పీడ విరగడకావాలని యావత్ తెలంగాణ సమాజం కోరుకుంటోందన్నారు. రైతు రుణమాఫీ ఎన్నికల ముందు కేసీఆర్‌కు జ్ఞాపకం వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్నివర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు. డబుల్ బెడ్ రూంల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో పేదలకు ఇండ్లు రావాలంటే కేసీఆర్ పాలన పోవాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు కేసీఆర్ అన్యాయం చేశారన్నారు. పేపర్ లీకేజితో లక్షల మంది నిరుద్యోగుల జీవితాలలో నిప్పులు పోశారని విమర్శించారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏమైందని.. ఎవరి సహాయం లేకుండా కేసీఆర్ స్టీల్ ఎలాంట్ పెడతామని ఉత్తరకుమారుడి ప్రగల్భాలు పలికారన్నారు. స్టీల్ ప్లాట్ ఏమైందో ఖమ్మం ప్రజలకు సమాధానం చెప్పి బీఆర్ఎస్ నాయకులు ఖమ్మం జిల్లాలో ఓట్లు అడగాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామన్నారని ఏమైంది పరిహారమని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి పువ్వాడ బీజేపీ కార్యకర్తలను అణచివేస్తున్నారని, కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన ఆయన వేల కోట్లు ఎలా సంపాదించారో ప్రజలు ఆలోచించాలన్నారు. షెడ్యూ ల్ ప్రకారమే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు వస్తాయనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నట్టు విలేకరుల ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ తమిళనాడు సహఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్రెడ్డి, నాయకులు గరికపాటి మోహన్‌రావు, బంగారు శృతి, కుంజా సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

## రెండ్రోలు భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

వీస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో పలు ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్తోపాటు నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం**

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎస్ శాంతికుమారి ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని ఆదేశించారు.

## రాజ్యసభలో అంతా కోటీశ్వరులే

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. 233 స్థానాలున్న రాజ్యసభలో 225 ఎంపీలుండగా, రూ.100 కోట్లకు పైగా ఆదాయం ఉన్నట్టు ప్రకటించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11 మంది పార్లమెంటేరియన్లలో ఐదుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురు ఎంపీల్లో ముగ్గురు ఉన్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాట్రిక్ రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఈ జాబితాలో 18 మంది ఎంపీలు ఉండగా.. వీరి మొత్తం ఆస్తుల విలువ రూ.9,419 కోట్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం.. రూ.100 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నట్టు ప్రకటించిన ఎంపీల్లో మహారాష్ట్రలోని 19 మంది ఎంపీల్లో ముగ్గురు ఉన్నారు. ఢిల్లీ నుంచి ముగ్గురు ఎంపీల్లో ఒకరు, పంజాబ్ నుంచి ఏడుగురు ఎంపీల్లో ఇద్దరు, హర్యానా నుంచి ఐదుగురు ఎంపీల్లో ఒక్కరు, మధ్యప్రదేశ్ నుంచి 11 మంది ఎంపీల్లో ఇద్దరు ఉన్నారు. నివేదక ప్రకారం, తెలంగాణకు చెందిన మొత్తం ఏడుగురు బిలియనీర్ల మొత్తం ఆస్తి రూ.5,596 కోట్లు. ఆంధప్రదేశ్‌కు చెందిన 11 మంది ఎంపీల ఆస్తుల మొత్తం రూ.3,823 కోట్లు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 30 మంది ఎంపీలు రూ.1,941 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. రాజ్యసభలోని 225 మంది సిట్టింగ్ ఎంపీలలో 75 మంది తమపై క్రిమినల్ కేసులున్నట్టు డిక్లేర్ చేశారు. 41 మంది ఎంపీలు (సుమారు 18 శాతం) తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ప్రకటించగా, వీరిలో ఇద్దరు ఎంపీలపై సెక్షన్ 302 కింద హత్య కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాలకు సంబంధించిన క్రిమినల్ కేసులు ఉన్నవారిలో నలుగురు ఎంపీలు ఉన్నారని నివేదిక తెలిపింది. కాగా, తమపై క్రిమినల్ కేసులున్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించిన ఎంపీల్లో బీజేపీకి ఉన్న 85 మంది రాజ్యసభ ఎంపీల్లో 23 మంది ఎంపీలు ఉన్నారు.. కాంగ్రెస్‌కు చెందిన 30 మంది ఎంపీల్లో 12 మంది, ఏఐటీసీ నుంచి 13 మంది ఎంపీల్లో నలుగురు, ఆర్జేడీ నుంచి ఆరుగురు ఎంపీల్లో ఐదుగురు, సీపీఎం నుంచి ఐదుగురు ఎంపీల్లో నలుగురు, ఆప్ నుంచి 10 మంది ఎంపీల్లో ముగ్గురు , వైఎస్ఆర్‌సీపీ నుంచి 9 మంది ఎంపీల్లో ముగ్గురు, ఎన్‌సీపీ నుంచి ముగ్గురు రాజ్యసభ ఎంపీల్లో ఇద్దరు ఉన్నట్టు నివేదిక తెలిపింది.

## జాబిల్లిపై తొలి ఫొటోలు..

బెంగళూరు, ఆగస్టు 18 (మనం న్యూస్): జాబిల్లిపై పరిశోధనల కోసం రోదసిలోకి దూసుకెళ్లిన భారత వ్యోమనౌక చంద్రయాన్-3 లక్ష్యం దిశగా విజయవంతంగా పయనిస్తోంది. చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్.. జాబిల్లి ఉపరితలం ఫొటోలను తన కెమెరాలో బంధించింది. ఈ ఫొటోలను ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా షేర్ చేసింది. చంద్రయాన్-3 వ్యోమనౌకలో ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ గురువారం విడిపోయిన తర్వాత కొద్దిసేపటికే ఈ ఫొటోలను తీసినట్లు ఇస్రో వెల్లడించింది. ఇందులో జాబిల్లి ఉపరితలంపై బిలాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ బిలాల పేర్లను కూడా ఇస్రో వెల్లడించింది. ఫ్యాబ్రీ, గియార్డనో బ్రునో, హర్కేబి జే తదితర వాటి ఫొటోలను ల్యాండర్ తీసింది. ఇందులో గియార్డనో బ్రునో జాబిల్లిపై ఇటీవలే గుర్తించిన అతిపెద్ద బిలాల్లో ఒకటి. ఇక హర్కేబి జే బిలం వ్యాసం దాదాపు 43 కి.మీలు ఉన్నట్లు తెలుస్తోంది.

**మరింత చేరువైన ల్యాండర్..**

చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లికి మరింత చేరువైంది. శుక్రవారం సాయంత్రం చేపట్టిన డీబూస్టింగ్ (వేగాన్ని తగ్గించే) ప్రక్రియ విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వెల్లడించింది. ల్యాండర్ (విక్రమ్), రోవర్ (ప్రజ్ఞాన్)తో కూడిన ల్యాండర్ మాడ్యూల్ ఆరోగ్యంగానే ఉందని తెలిపింది. తాజా విన్యాసంతో ల్యాండర్ మాడ్యూల్ తన కక్ష్యను 113 కి.మీ X 157 కి.మీ తగ్గించుకుంది. రెంబో బూస్టింగ్ ప్రక్రియ ఆగస్టు 20న తెల్లవారుజామున 2గంటలకు చేపట్టనున్నట్లు తెలిపింది. రెండో విన్యాసం తర్వాత ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి ఉపరితలానికి మరింత చేరువ కానుంది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 23న సాయంత్రం దక్షిణ ధ్రువంపై ల్యాండర్ కాలుమోపనుంది.

## సమష్టితత్వం చాలా విలువైనది

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : పంచాయతీలు ప్రజాస్వామిక వ్యవస్థకు మూల స్తంభాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జిల్లాల అభివృద్ధి కోసం జిల్లా పంచాయతీ సభ్యులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. డామన్ అండ్ డయ్యూలో జరుగుతున్న క్షేత్రీయ పంచాయతీరాజ్ పరిషత్‌ను ఉద్దేశించి ఆయన శుక్రవారం వర్చువల్ విధానంలో మాట్లాడారు. సామాన్యుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పంచాయతీ సభ్యులు కృషి చేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు శ్రమించాలని కోరారు. మీ జిల్లాలో పదో తరగతి, పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వండి. క్రీడల్లో ప్రశంసలు పొందడానికి మార్గదర్శనం చేయండి, మరింత ఎక్కువ మందికి టీకాకరణ జరిగేలా కృషి చేయండని చెప్పారు. సమష్టితత్వం చాలా విలువైనదని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నమ్ముతాయని చెప్పారు. ఆ దిశగానే అవి పని చేస్తున్నాయని చెప్పారు. వ్యవస్థ, విలువలు, అంకిత భావం పట్ల తమకు నమ్మకం ఉందని, సమష్టి బాధ్యత స్ఫూర్తితో తాము ముందడుగు వేస్తున్నామని చెప్పారు. తమకుగల అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం శక్తి, సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచుకునే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొన్నారు.

## మహా యోధుడు సర్వాయి పాపన్న

హైదరాబాద్, ఆగస్టు 18 (మనం న్యూస్): తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని సీఎం కేసీఆర్ కొనియాడారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన కృషిని, పోషించిన చారిత్రక పాత్రను సీఎం స్మరించుకున్నారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

## 'హెల్త్ ఎమర్జెన్సీ'ని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: నిర్దేశిత 2030 లక్ష్యానికి ముందే క్షయ వ్యాధి నిర్మూలన దిశగా భారత్ ముందుకు సాగుతున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గుజరాత్లో ఏర్పాటు చేసిన జీ 20 ఆరోగ్యశాఖ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్గా ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత లభ్యతను అందరికి సులభతరం చేసేలా చొరవ చూపాలని జీ 20 సభ్యదేశాలకు పిలుపునిచ్చారు. ప్రజాప్రయోజన ఆవిష్కరణలకు ముందుకు రావాలని కోరారు. దీంతోపాటు తదుపరి 'హెల్త్ ఎమర్జెన్సీ'ని నివారించేందుకు, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ స్థాయి చొరవ.. మనందరి ప్రయత్నాలకు ఒక ఉమ్మడి వేదికగా నిలుస్తుంది. డిజిటల్ విధానాలు, ఆవిష్కరణలు ఇందుకు తోడ్పడతాయి. ప్రజాప్రయోజనాల కోసం ఆవిష్కరణలకు ముందుకు రావాలి. ఒకే పనికి వేర్వేరుగా నిధుల వినియోగాన్ని నివారించేందుకు సహకరించాలి అని ప్రధాని మోదీ కోరారు. సాంకేతికత లభ్యతను సులభతరం చేయడం ద్వారా 'గ్లోబల్ సౌత్' దేశాల్లోని ఆరోగ్య సేవల్లో అంతరాన్ని పూడ్చేందుకు వీలు కలుగుతుందన్నారు. 'నిక్షయ్ మిత్ర' కార్యక్రమం కింద భారత్లో దాదాపు 10 లక్షల మంది క్షయ రోగులను పౌరులు దత్తత తీసుకున్నారని.. 2030 ప్రపంచ లక్ష్యానికి చాలా ముందుగానే దేశంలో టీబీ నిర్మూలిస్తామని చెప్పారు.

## జల విలయాన్ని 'రాష్ట్ర విపత్తు'గా ప్రకటిస్తున్నా..

(మొదటిపేజీ తరువాయి)

సీఎం సుఖ్వీందర్ సుఖు తెలిపారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ను ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్రం స్పందించి దీనిని 'జాతీయ విపత్తు'గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. ఆదివారం నుంచి కురుస్తున్న జోరువానల కారణంగా శిమ్లా సహా పలు జిల్లాల్లో కొండ చరియలు విరిగిపడి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సీఎం సుఖ్వీందర్ సుఖు మీడియాతో మాట్లాడుతూ సహాయక చర్యలను వేగవంతం చేశామని చెప్పారు. వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి కావాల్సిన సాయం అందజేస్తున్నామన్నారు. కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించి నష్టాన్ని అంచనా వేశాయని పేర్కొన్నారు. తక్షణమే ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ఈ వరదల కారణంగా రాష్ట్రానికి రూ.10వేల కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నామని సుఖు తెలిపారు. మరోవైపు సమ్మర్హిల్లో నేలకూలిన శివాలయం శిథిలాల కింద నుంచి ఇవాళ మరో మృతదేహాన్ని సహాయక బృందాలు వెలికితీశాయి. దాంతో వర్షాల కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 75కు చేరింది. ఒక్క శిమ్లాలోనే మూడు చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో 22 మంది ప్రాణాలు కోల్పోయారని ఎస్పీ సంజీవ్కుమార్ గాంధీ పేర్కొన్నారు. ఆలయ శిథిలాల మరో ఆరు మృతదేహాలుండొచ్చని భావిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 217 మంది ప్రాణాలు కోల్పోయారు. 11,301 ఇళ్లు పాక్షికంగా, పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండటంతో 506 రహదారుల్లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. కాంగ్రా జిల్లాలో వరదలు సంభవించిన నేపథ్యంలో గత మూడు రోజుల్లోనే 2,074 మందిని లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## మహిళపై పోలీసుల దాడి.. గవర్నర్ ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

సీపీలను ఆదేశించారు. 48 గంటల్లో నివేదిక ఇవ్వాలన్నారు. బాధిత మహిళకు అండగా ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీకి గవర్నర్ సూచించారు. ఆగస్టు 15 రాత్రి 11 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా.. ఎల్బీనగర్ చౌరస్తాలో పోలీసులకు ముగ్గురు మహిళలు కనిపించారు. స్థానికంగా ఇబ్బంది కలిగిస్తున్నారంటూ ఠాణాకు తీసుకొచ్చారు. సెక్షన్ 290 కింద కేసు నమోదు చేశారు. వారిలో మీర్పేటకు చెందిన మహిళ.. తమను ఎందుకు తీసుకొచ్చారని గట్టిగా ప్రశ్నించారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు శివశంకర్, సుమలత ఆమెపై లాఠీతో విరుచుకుపడ్డారు. ఆమె ఎడమ మోకాలి పైభాగం పూర్తిగా కమిలింది. అరికాళ్లపై కొట్టడంతో నడవలేని పరిస్థితి. రాత్రంతా స్టేషన్లో ఉంచి, ఉదయం ఇంటికి పంపించారు. ఈ వ్యవహారంలో రాత్రి విధుల్లో ఉన్న ఎస్ఐ పాత్రపైనా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన సూచనతోనే దాడి జరిగినట్లు బాధితురాలు ఆరోపించారు. కేసు నమోదైంది. కమిషనర్ చౌహాన్ విచారణకు ఆదేశించారు. దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ శివశంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## దుబ్బాక అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- మున్సిపల్ అభివృద్ధికి మరో రూ. 10 కోట్లు మంజూరు
- దుబ్బాక మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి



దుబ్బాక టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపల్ కార్యాలయం వద్ద విలేకర్ల సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి గతంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ. 20 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దీనికి అదనంగా మరో రూ. 10 కోట్ల నిధులను నేడు దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు అసెంబ్లీ మాట్లాడినంత మాత్రాన దుబ్బాకకు నిధులు మంజూరు కాలేవని, మంత్రి హరీశ్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషితోనే దుబ్బాకకు నిధులు మంజూరయ్యాయన్నారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ఎమ్మెల్యే కల్లబొల్లి మాటలు ఎవరు కూడా నమ్మరన్నారు. మున్సిపల్ అభివృద్ధికి రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు దుబ్బాక ప్రజల పక్షాన, పాలకవర్గ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవుని లలిత, శ్రీజ, ఆస యాదగిరి, బాలకృష్ణ, బత్తుల స్వామి, కనకయ్య, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, నాయకులు పల్లె రామస్వామి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ఎంగారి రాజిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరిలో కాండం తొలుచు పురుగు నివారణపై అవగాహన సదస్సు



కొమురవెల్లి, ఆగస్టు 18, మనం న్యూస్: మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో వరి పంటలో ఉధృతంగా వస్తున్న కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) నివారణపై అవగాహన కల్పించారు. వరిలో ఉధృతంగా వస్తున్న కాండం తొలుచు పురుగును బయోలాజికల్ పద్ధతుల ద్వారా అరికట్టవచ్చు. పంట చేలకు ఉపయోగపడే జీవులను ఉపయోగించి పంట పురుగులను అరికట్టడం జరుగుతుంది. అందులో భాగంగా రైతులు వరి పొలంలో ఎంటమో పాథోజెనిక్ నిమోటోడ్స్ ఈపిఎన్ (నీమా పవర్) ఎకరానికి రెండు కిలోలు వాడుకోవాలి. ఈ నీమా పవర్‌ను మట్టిలో కలుపుకొని పొలంలో అక్కడక్కడ పడేటట్లు చల్లుకోవాలి, ఇలా చేయడం వల్ల ఇందులోని నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగుపై ఆధారపడి ఆహారాన్ని తీసుకుంటాయి. ఈ నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగు పైన టాక్సిన్స్ విడుదల చేయడంతో కాండం తొలుచు పురుగు చనిపోతుంది. ఈ విధంగా నిమాటోడ్స్ పురుగుపై ఆధారపడి పురుగు చంపుతాయి. ఒక ఎకరానికి రెండు కిలోల నీమ్ పవర్ అవసరం అవుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ డివిజన్ ఏడిఏ రాధిక, కొమురవెల్లి మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## బిసి కులగణన చేపట్టకపోవడం సిగ్గుచేటు

- బామ్ సెఫ్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ కుమార్



తొగుట, ఆగస్టు 18, మనం న్యూస్: బీజేపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం బిసిల జనగణన చేపట్టకపోవడం సిగ్గుచేటని బామ్ సెఫ్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ నాగెల్లి కుమార్ విమర్శించారు. తొగుట మండల కేంద్రంలో శుక్రవారం బామ్ సెఫ్ పదవ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ దేశంలో పశువుల లెక్కలు తీసే బీజేపి దేశ జనాభా మెజార్టీ ప్రజలైన బిసిల కుల గణన చేపట్టకుండా రాజ్యాంగాన్ని ల్లుంఘిస్తుందన్నారు. బిసిల జనగణన చేపట్టబోమని సాక్షాత్తు దేశ ప్రధాని సుప్రీం కోర్టులు అఫిడవిట్ వేశారన్నారని, ఈనెల 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బామ్ సెఫ్ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ తొగుట మండలంలో నేటి వరకు దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించకపోవడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దళితుల ఆర్థికాభివృద్ధికి దళితబంధు పథకం ఎంతో దోహదం చేస్తుందని, పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేశం, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్ తల్వార్ గౌడ్

కొమురవెల్లి, ఆగస్టు 18, మనం న్యూస్ః మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు సుమన్ తల్వార్ గౌడ్ హాజరయ్యారు. పాపన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి స్థిరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనంతరం కొమురవెల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పీడిత ప్రజల బానిసత్వ విముక్తి కోసం నైజాం పాలనలోని రజాకార్ల హింసాత్మక ఘటనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి గుండె ధైర్యంతో ఉక్కు పిడికిలి బిగించి పదునైన మన గౌడ ఆయుధం గీస కత్తి చేతబట్టి రజాకార్లను తరిమికొట్టిన కొదమ సింహం బడుగు బలహీన వర్గాలతో సైన్యాన్ని తయారు చేసిన మన గౌడ్ పాపన్న. తెలంగాణ ప్రాంతాన్ని ఏలిన ఛత్రపతి సర్వజన చక్రవర్తి మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను, ధైర్యాన్ని గుండెల్లో నింపుకొని ఇప్పటికైనా మన గౌడ కులస్తులు ఏకమై ఐక్యతగా పిడికిలి బిగించి మనమంతా సంఘటితమై అన్ని రంగాల్లో విజయం సాధిస్తామని ఆ మహనీయుని సాక్షిగా జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన హక్కుల పోరాట సమితి మోపుదిబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధికార ప్రతినిధి బత్తిని నరసింహులు గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొమురవెల్లి మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రాజు గౌడ్, కోశాధికారి బుడిగె గురువయ్య గౌడ్, ముత్యం విజయ్ కుమార్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బత్తిని పెద్ద నర్సింలు గౌడ్, ముత్యం పరశురాములు గౌడ్, శివలింగ రమేష్ గౌడ్, దొడ్ల బిక్షపతి గౌడ్, ముత్యం కరుణాకర్ గౌడ్, ముత్యం పరశురాములు, కొన్నె నాగరాజు, ముత్యం నర్సింలు గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నంగునూరులో...

రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దార్‌ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నంగునూరులో గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షులురాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప వీరుడని కొనియాడారు. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్య కుటుంబానికి చెందిన ధీరుడన్నారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదురించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన వీరుడన్నారు. అనంతరం నంగునూరు గ్రామ గౌడ సొసైటీ నూతన కమిటీ సభ్యులను కోల రమేష్ గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు







పురుషోత్తం గౌడ్, మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి కోల యాదగిరిగౌడ్, గౌడ సంఘం నాయకులు కోల రామచంద్రం గౌడ్, జాకీర్ ఎల్లా గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, కోల గణేష్ గౌడ్, పురుషోత్తం గౌడ్, వేణు గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల భాస్కర్ గౌడ్, ముష్మీమీర్ పరశురాములు గౌడ్, సిల్వేరి కృష్ణ గౌడ్, కోల సాయిరాం గౌడ్, రంగు శ్రీనివా గౌడ్, కాచగోని రాములు గౌడ్, కోల ఎల్లా గౌడ్, తాళ్లపల్లి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తొగుటలో....



తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను బహుజన సంఘాల ఆధ్వర్యంలో తొగుట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా తూంకుంట 11వ వార్డు కౌన్సలర్ పచ్చిమడ్ల నర్సింగ్ గౌడ్ మాటాల్డుతూ తెలంగాణ గడ్డమీద మూడువందల సంవత్సరాల క్రితమే మొఘల్ సామ్రాజ్యానికి వయతిరేకంగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, తెలంగాణ పుడమిలోనే తిరుగుబాటుతత్వాన్ని భూస్వాములకు రుచి చూపించిన వీరుడు అని కొనియాడారు. 300 సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. నేటి యువతకు సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, బండారు రమేష్ గౌడ్, అఖిల్ గౌడ్, రమేష్, అనిల్, అరుణ్, మరుపల్లి మల్లేశం గౌడ్, మరుపల్లి సురేష్ గౌడ్, రాకేష్ గౌడ్, మరుపల్లి సాయికుమార్ గౌడ్, మరుపల్లి రమేష్ గౌడ్, రాజశేఖర్, కంచర్ల అక్షయ్ గౌడ్ పాల్గొన్నారు.

### సిద్దిపేట అర్బన్‌లో...

తొలి తెలంగాణ వీరుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు మరుపల్లి స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు రంగధాంపల్లి శ్రీనులు అన్నారు. సర్వాయిపాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ గౌడ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి రోడ్డు చౌరస్తాలో గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో 300 ఏళ్ల క్రితమే బహుజనులందరినీ ఏకం చేసి గోల్కొండ రాజ్యాన్ని స్థాపించిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. పీడి, అణగారిన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని మొఘలాయిలపై తిరుగుబాటు చేసిన మహోన్నత వ్యక్తి, యుద్ధ వీరుడు అని కొనియాడారు. బహుజనులంతా పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జె. నరేష్ గౌడ్, సాయి గౌడ్, ఆర్గనైజర్ బి. శ్రీనివాస్ గౌడ్, దూలం స్వామి గౌడ్, నాయకులు రాము గౌడ్, బాలకిషన్ గౌడ్, రజనీకర్ గౌడ్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పాపన్నపేటలో

బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు పాపన్నపేట మండల వ్యాప్తంగా శుక్రవారం గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మల్లంపేట, కుర్తివాడ, యూసుఫ్‌పేట, అబ్లాపూర్, కొడపాక సహా మండల వ్యాప్తంగా గౌడ సంఘం సోదరులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గౌడ సోదరులు మల్లంపేటలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా మెదక్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బహజనుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

### దౌల్తాబాద్‌లో...

దౌల్తాబాద్ మండలం మహ్మద్ షాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బరుచి చూపించి కొన్ని నెలల పాటు గోల్కొండ కోటను ఏలిన మహా యోధుడు, చక్రవర్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌షాపూర్ సర్పంచ్ స్వప్న పూర్ణయ్య, రామస్వామి గౌడ్, భాస్కర్ గౌడ్, దౌల్తాబాద్ రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మిరుదొడ్డిలో....

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండలంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మొఘల్ సామ్రాజ్యవాదులతో ఆయన చేసిన యుద్ధం, బహుజనుల సామ్రాజ్య స్థాపన కోసం సర్వాయి పాపన్న చేసిన పోరాటాలను వారు గుర్తు చేశారు. అదేవిధంగా అక్బర్‌పేట భూంపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్య విప్లవ మలిదశలో దండెత్తిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. గెరిల్లా సైన్యంతో మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి వరంగల్ కోటను, గోల్కొండ కోటను జయించారన్నారు. జమీందారులు, జాగీర్దార్‌లు, పెత్తందారులతో పోరాడి వారికి ఎదురునిలిచిన పోరాట యోధుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ అధ్యక్షులు ఎల్లగౌని అజయ్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, నేరెళ్ల శ్రీకాంత్, నేరెళ్ల వెంకట్, రాజు, శేఖర్, నరేష్, ప్రశాంత్, నవీన్, అంజి, మహేష్, శేఖర్, వినయ్, బిఆర్ఎస్‌వి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పాపని సురేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బోయ శ్రీనివాస్, భూంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు పాపని యాదగిరి గౌడ్, ఎంపిటిసి ఉల్లెంగల నరేష్, అబ్బుల బాలా గౌడ్, పాపని స్వామి గౌడ్, తాళ్ల అంజా గౌడ్, దోమకొండ నర్సింలు గౌడ్, పాపని సత్యనారాయణ, బోయిని స్వామి, అతికం లింగం, పాపని వినయ్‌కుమార్ గౌడ్, వడ్ల ప్రభాకర్, అయితం శ్రీనివాస్, నందాల కిషన్, కడవేర్గు కృష్ణమూర్తి, నగేష్, సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖజానా ఖాళీ..అందుకే మద్యం టెండర్లు



- బీఆర్ఎస్, కాంగ్రెస్ కుటుంబ పాలన మనకొద్దు
- దళితబంధును బీఆర్ఎస్ బంధులా మార్చారు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
- సామాన్యులకు అందని డబుల్ బెడ్‌రూమ్‌లు : కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి
- కమిషన్‌ల కోసమే సంక్షేమ పథకాలు : జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి

హుస్నాబాద్, ఆగస్టు 18, (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యింది కాబట్టే ముందస్తుగా మద్యం టెండర్లకు శ్రీకారం చుట్టారంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు హజరైనారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలంటూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కేసీ ఆర్ అవినీతిపై పోరాటాలను జనం కోరుకుంటున్నారని వారు చెప్పారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడం బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ఇండ్లు రావాలంటే కేసీఆర్ గద్దె దిగాల్సిందేనని వారు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లు సామాన్యులకు అందని ద్రాక్షగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దళితబంధును బీఆర్ఎస్ బంధులా మార్చారని వారు విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను



ఆరు లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టారన్నారు. ఖజానాలో డబ్బుల్లేక గడువు ముగియక ముందే వైన్సులకు టెండర్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటైన మొదటి రోజే కేసీఆర్ మోసం మొదలైందని, దళితుడిని సీఎం చేస్తానని చెప్పి తానే గద్దెనెక్కారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం యొక్క వైఫల్యాలు, దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్, బిసి బంధు, గృహలక్ష్మీ పథకాలకు ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక బీఆర్ఎస్ నాయకులందరికి కమిషన్లు ఇస్తేనే లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని వారు విమర్శించారు. గత తొమ్మిదేండ్లలో చేయని బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం మూడు నెలల్లో చేయడానికి ముందుకు వస్తుందంటే కేవలం ప్రజలను మళ్ళీ మోసం చేయడానికే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానాలో ఒక్క పైసా లేదని ప్రజలందరికి తెలుసు అన్నారు. ప్రభుత్వ భూములను వేలం వేసుకుంటు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారంటూ వారు మండిపడ్డారు. ప్రజలందరికి ఆశ చూపి ఓట్లు దండుకుందామనుకుంటుంది కానీ ప్రజలు ఆ ఓటుతోనే బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారంటూ వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు కమిషన్లు తీసుకొని బిసిబంధు, దళిత బంధు ఇస్తున్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. సంక్షేమ పథకాలకు కమిషన్లు బంద్ చేపిస్తారా లేదంటే దొరికిన బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టమంటరా అంటూ వారు ప్రశ్నించారు. గరీబోళ్ల దగ్గర కమిషన్లు అడిగేందుకు సిగ్గు ఉందా అంటూ వారు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు కమిషన్‌లు ఇస్తేనే పథకాలు అమలు చేస్తామంటున్నారని, ప్రతి ఊరిలో తిరిగినపుడు ప్రజలు మా దృష్టికి తీసుకువస్తున్నారని వారు తెలిపారు. అంతకు ముందు బీజేపీ నాయకులు ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు అడ్డుకునేందుకు యత్నం చేసారు. కానీ అప్పటికే దిష్టిబొమ్మకు బీజేపీ నాయకులు నిప్పు పెట్టడంతో పోలీసులు ఏమి చేయలేకపోయారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్‌లు దొడ్డి శ్రీనివాస్, ఆయా మండలాల అధ్యక్షులు చిరంజీవి, ఖమ్మం వెంకటేశం, విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, ఆయా మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

- అఖిలపక్షం జేఏసి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో



చేర్యాల, ఆగస్టు 18, మనం న్యూస్ః రాజకీయంగా, చారిత్రకంగా, భౌగోళికంగా అన్ని రకాల అర్హతలు కలిగిన చేర్యాల పట్టణాన్ని ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్షం జేఏసి నాయకులు గాంధీ సెంటర్ వద్ద సుమారు రెండు గంటల పాటు భారీ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జేఏసి, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా నిలిచిన చేర్యాల పట్టణం రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని ముక్కలుచెక్కలుగా చేసి అసెంబ్లీ స్థానం జనామ, ఎంపి స్థానం భువనగరి, డివిజన్ స్థానం గజ్వేల్, ఏసిపి, విద్యుత్ హుస్నాబాద్, జిల్లా సిద్దిపేటలకు విడదీసి చేర్యాల ప్రాంతాన్ని అభివృద్ధి చెందకుండా పూర్తిగా అడ్డుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని గత ఐదు సంవత్సరాల నుండి జేఏసి, అఖిల పక్షం ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం చలించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే, మంత్రులకు సైతం వినతిపత్రాలు అందించడం జరిగిందని, కానీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఏ ఒక్కరు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, లేని పక్షంలో అఖిలపక్షం జేఏసి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, లేదంటే ప్రజాప్రతినిధులు వారి పదవులకు రాజీనామా చేసి డివిజన్ ఉద్యమంలో కలిసి రావాలని డిమాండ్ చేశారు.

# దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్‌ది

- పదేళ్లలో వందేళ్ల అభివద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్.ప్రభుత్వానిది
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





వరంగల్, ఆగస్టు 18, మనం ప్రతినిధి : దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలో చర్లపల్లి, రాయపర్తి, నడికూడ గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ 3 కోట్ల 68 లక్షల 90 వేలతో పలు అభివద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. చర్లపల్లి గ్రామంలో రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ 33.90 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో పూర్తయిన మౌలిక వసతుల కల్పన పనుల ప్రారంభం, రాయపర్తి గ్రామంలో రూ 2 కోట్ల 75 లక్షలతో రాయపర్తి గ్రామం నుండి నడికూడ గ్రామం వరకు నూతన బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, నడికూడ గ్రామంలో రూ 20 లక్షలతో మహిళ భవనం, రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. నాడు వ్యవసాయం దండగ అని గత పాలకులు అన్నారు. నేడు కేసీఆర్ కషితో వ్యవసాయం అద్భుత ప్రగతి సాధించిందని వివరించారు. నాడు కరువు కాటకాలతో కటకటలాడిన తెలంగాణ నేడు కల్పతరువుగా మారిందని, భూముల రూపురేఖలు మారిపోయి నేడు సిరుల పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ రుణమాఫీ చేశారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయాన్ని చిన్నచూపు చూశారని, రైతుల బాధలను అవహేళన చేశారని అన్నారు. మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగి, సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసుకున్నాము, ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ : మండలంలోని తాటికొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోనియాదగిరి అధ్యక్షతవయించగా ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న ఆవశ్యకతపై వివరిం చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాపోలు మధుసూదన్ రెడ్డి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ మారపాక రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, ఉపాధ్యక్షుడు దేశిని రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, నాయకులు, సానాది రాజు, ఉమ్మగొని రాజు, రేకుల రాజు, రవి, రాజు పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు, సిద్దుల సుదర్శన్, ఎడమ శంకర్, ఐలోని శ్రవణ్, రొయ్యల కనకయ్య, కోరు కొప్పుల మహేందర్, బూరుగు రవి, ఉమ్మగొని యాకయ్య, మోడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి మినీ ఫంక్షన్ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి



హసన్‌పర్తి, ఆగస్టు 18, మనం న్యూస్: గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్‌పర్తిలోని నల్లగట్టుగుట్ట ఎదురుగా మహాలక్ష్మి మినీ ఫంక్షన్ హాలును శుక్రవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్, ఫంక్షన్ హాల్ యజమాని సంపత్, మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్ నాయకులు పాపిశెట్టి శ్రీధర్, వి. సంసురేందర్ రెడ్డి, కందుకూరు చంద్రమోహన్, చకిలం రాజేశ్వరరావు, దీకొండ బిక్షపతి, వల్లాల శ్రీకాంత్ బండ జీవన్ రెడ్డి, సుభాష్, కష్ణమూర్తి, వెలిగేటి రాజారెడ్డి, నేతలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు



కాజీపేట, ఆగస్టు 18, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణంలోని సామిడి గౌడ సంఘం ఆధ్వర్యంలో బొల్లికొండ యాదగిరి అధ్యక్షతన 62 వ డివిజన్ లో సర్ధార్ సర్వయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ బిడ్డనే కాకుండా బహుజనుల నాయకుడని, ఆయన చూపిన బాటలో నడిచి రాజ్యాధికారం చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంచు కష్ణ, పాలడుల శివ, కటాపూర్ రాజు, పల్లగాని అమ్మయ్య, పిల్లల సుధాకర్, వెనకటేష్ గీత కార్మికులు బండి కరుణాకర్, రాజు, మోడం రాజేష్, రాంకి, భారత్, సన్నీ, సుంచు రఘు, అశోక్, ప్రభాకర్, రాజకుమార్, చిర్ర విజయ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ బిక్ష పెట్టిన మీ రుణం తీర్చుకుంటా

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- కడియం సమక్షంలో బిజెపి
- కాంగ్రెస్ నుండి 500 మంది చేరిక






స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ : 1994 లో రాజకీయ బిక్ష పెట్టిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితా వెలువడనున్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రత్యేకత సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో కడియం శ్రీహరిని కలవడానికి వచ్చిన మహిళలు పురుషులు డప్పు కళాకారులు వివిధ కుల సంఘాల పెద్దలు కార్యకర్తలు ఆయనను కలిసి మా నాయకుడు మా దగ్గరికి చేరుకుంటున్నాడు జై కడియం శ్రీహరి జై చంద్రశేఖర రావు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి డబ్బు చప్పులతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ 1994, 1999, 2008 ఎన్నికల్లో ఆశీర్వదించిన మీరు 2014లో ఎంపీగా, 2015, 2021లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీకు తల వంపులు తేకుండా నీతి, నిజాయితీగా పనిచేశానన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన నేను పేదల కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు కషి చేశాను తప్ప అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించలేదన్నారు. పార్టీ, పార్టీ అధినేత తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను కట్టుబడి ఉంటానని అవకాశం ఇస్తే మీ ఆశీర్వాద బలంతో గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసుకునేందుకు నిండు మనసుతో ఆశీర్వదించాలన్నారు. గన్ పూర్ అభివద్ధిలో ఎన్నో పనులు చేశానని మోడల్ కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ పోలీస్ స్టేషన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్టీసీ బస్టాండ్ జూనియర్ కళాశాల ప్రతి గ్రామములో వాటర్ ట్యాంకు ప్రతి పాఠశాలలో అదనపు గదులు సిసి రోడ్లు కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్లో ఇలా చెప్పుకుంటూ పోతే నేను రాకముందు ఎలా నియోజకవర్గంలో నేను వచ్చిన తర్వాత ఎలా ఉందో ఆనాడు నాతో పని చేసిన నాయకులకు కార్యకర్తలకు తెలుసునని ఆయన అన్నారు పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో గతాన్ని గడిచిన తొమ్మిదేళ్లతో పోల్చుకుంటే జరిగిన అభివద్ధి మన కళ్ళ ముందు ఉందన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివద్ధిని చూసి మరో మారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. నిరంతర విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి మొదలైన పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే కాంగ్రెస్, బిజెపి పార్టీలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నించాలన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసుకునేందుకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బెలీద వెంకన్న, శివుని పల్లి ఎంపీటీసీ బుర్ర లతశంకర్, సర్పంచ్ పోగుల సారంగపాణి, ఎంపీటీసీగన్ను నరసింహులు, జగన్ మాజీ సర్పంచ్ బచ్చయ్య నీరటి ప్రభాకర్, నీల గట్టయ్య, పెసరు సారయ్య, మాజీ ఎంపిటిసిలు.గోనెల ఉపేందర్, డాక్టర్ జైహింద్, రెడ్ల సోమయ్య, ఎండి యాకుబ్ పాషా. మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్ మాజీ జెడ్పిటిసి.రాజేష్ నాయక్, ఎల్మకంటి నాగరాజు, జీడి రమేష్, జోసెఫ్, జీడి ప్రసాద్ వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు మహిళలు. మోడల్ కాలనీ. రైల్వే కాలనీ ముదిరాజ్ కాలనీ మెయిన్ బజార్ .ఎస్సీ కాలనీ. ఇంద్ర నగర్ కాలనీ. దాసరి వాడ కాలనీ. నాయి బ్రాహ్మణులు రజకులు. ముదిరాజులు కురుమ సంఘం నాయకులు పద్మశాలి సంఘం నాయకులు. మైనార్టీ సెల్ నాయకులు. డప్పు కళాకారులు కడియం యువసేన.నాయకులు పాల్గొన్నారు.

## సృజనోత్సవ్ 2023 అవార్డ్స్ ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు




హనుమకొండ, ఆగస్టు 18, మనం న్యూస్ : హైదరాబాద్ రవీంద్ర భారతిలో స్వర్ మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో సజనోత్సవ్ 2023 అవార్డ్స్ ఫంక్షన్ జరిగింది. ఈ ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు, సోషల్ అక్టివిస్ట్ ఈవి శ్రీనివాస్ రావు అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశ సనాతన కళలను పరిరక్షించి భావితరాలకు అందజేయాలని అన్నారు. ఇటువంటి వేడుకలు ఏర్పాటు చేయడం ద్వారా చిన్నారులకు ప్రొత్సాకరంగా ఉంటుందన్నారు. అతిధిగా పాల్గొన్న పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు లాంటి గొప్ప వ్యక్తి ప్రక్కన కూర్చునే అవకాశం రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిదంగా సజనోత్సవ్ 2023 అవార్డ్స్‌లో పాల్గొని అవార్డ్స్ తీసుకున్న దేశంలోని అన్ని రాష్ట్రాల కళాకారులకు అవార్డ్స్ అందచేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ మహతి కళా పరిషత్ అధ్యక్షుడు డా.బి ఆదిత్య కిరణ్‌కి నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ అవార్డ్స్ ఫంక్షన్‌లో పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, డా ఆదిత్య కిరణ్ జి, సోషల్ అక్టివిస్ట్ ఈవి శ్రీనివాస్ రావు ను శాలువా, మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవ రావు, తెలంగాణ ఎడ్యుకేషన్ డెవెలప్ మెంట్ సొసైటీ చైర్మన్ బి బెంజమిన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, సుమన్ టివి చీఫ్ ఎడిటర్ బి. కేశవా రావు, వివి బిజినెస్ గ్రూప్ చైర్మన్ వైవివిఎస్ లక్ష్మణ్ కుమార్, సెక్రటరీ, హిందూస్తాన్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ సొసైటీ కలకత్తా ప్రొసెంజిత్ పొద్దార్ , డిపిఎస్ వరంగల్ చైర్మన్ వి రవి రెడ్డి, నాడెం శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. 300 మంది అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. శ్రీ శివసాయి కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్ హనుమకొండ నుండి 11 మంది అవార్డ్స్ (డాన్స్ ఇన్స్ట్రక్టర్ దివ్య ఆధ్వర్యంలో) అందుకున్నారు. డాన్స్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి, ఎమ్మెల్యే





వరంగల్ టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ సిఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆయన చిత్రపటానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బహుజన అత గౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం కోసం చేసిన కషి చరిత్రలో నిలిచి పోతుందని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలో పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతు బందు అధ్యక్షురాలు ఏల్లవుల లలితా యాదవ్, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్హులందరికీ గృహలక్ష్మి ఇవ్వాలి

- బిజెపి మండల అధ్యక్షుడు ధారావత్ రాజు



నర్మెట్ట, జూలై 18, మనం న్యూస్ : అభివద్ధి అంటే సొంత పార్టీ నాయకుల కు పథకాలు అందడం కాదని అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నాడు. మండల కేంద్రం చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అప్పుల పాలైనారని ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడ్డారని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో కేంద్ర ప్రభుత్వం రూ 4466 కోట్లు మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం కేవల రూ 33 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రమే నిర్మించింది. అని అవి సైతం బిఆర్ఎస్ నాయకులకి అన్యాయమని అన్నారు పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని గతంలో తెలిపిన విధంగా రూ. 5 లక్షల లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి సొక్కం అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ నరేష్, వినోద్, గంగ ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు పోలురాజు, నక్క సంపత్ రాజబోయిన శ్రీనివాస్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకానీ రంజిత్, దారావత్ రాజు, నాయకులు చెవుల రాజు, మాలోతు నాగేష్, పాతూరి నారాయణరెడ్డి, సిద్ధులు, కొమురెల్లి, కొర్ర నరేష్, కొమరయ్య బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ డిపో మేనేజర్‌కి శుభాకాంక్షలు

- బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ టిఎస్ ఆర్టీసీ వరంగల్1 డిపో మేనేజర్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డిపో మేనేజర్ కి భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ డిపో మేనేజర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పూర్తి స్థాయిలో సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాల నుండి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కళాశాలకు, పాఠశాలకు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లాలంటే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేయడానికి నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. వివిధ గ్రామాల నుండి విద్యార్థులు, వ్యాపారులు, రైతులు ఘనపూర్ డివిజన్ కేంద్రానికి రావాలంటే భారీ మొత్తంలో ప్రైవేట్ వాహనాల్లో అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నాయని అన్నారు. గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాల్లో వెళ్లడం తప్పడం లేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలకు రోడ్ సర్వే చేయించి విద్యార్థుల సౌకర్యం కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

## పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

- చిరస్మరణీయుడు సర్దార్ సర్వాయి పాపన్న



కాజీపేట, ఆగస్టు 18, మనం న్యూస్ : పాపన్న ఆశయాలైన బహుజన రాజ్యాన్ని స్థాపించడం కోసం మనమందరం బహుజనులను ఏకంచేయి పట్టుకొనిలని, చిరస్మరణీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో పాపన్న జయంతి వేడుకలు గీత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు బత్తిని నాగరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. అనంతరం గౌడ సోదరులు నిర్వహించిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటి ఉపాధ్యక్షులు మండల కుమార్, పూజారి శ్రీనివాస్, బండి సూరయ్య, బండి వెంకటేశ్వర్లు, పూజారి బిక్షపతి, మండల శ్రీనివాస్, పూజారి రమేష్, గీతా కార్మికులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ తహాశీల్దార్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ



బషీరాబాద్, ఆగస్టు 18. మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలకు వివిధ శాఖలో వారి విద్య అర్హతను బట్టి ఆయా శాఖలలో విధులకు పంపడం జరిగింది అదేవిధంగా బషీరాబాద్ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు జూనియర్ అసిస్టెంట్ గా అంజిలప్ప, గోవింద్, రికార్డ్ అసిస్టెంట్‌గా బిచ్చప్ప, నర్సమ్మ, మునియప్ప, బాధ్యతలు స్వీకరించడం అయినది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మేము విఆర్ఎల్‌గా ఎన్నో రోజుల నుంచి విధులు నిర్వహిస్తున్నాం కెసిఆర్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారంగా మాకు రెగ్యులేషన్ చేస్తూ ఉద్యోగం ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా మేము విఆర్ఎల్ గా బషీరాబాద్ మండలం తాసిల్దార్ ఆఫీస్ లో పని చేసాం మళ్లీ తిరిగి మాకు ఇక్కడే జూనియర్ అసిస్టెంట్ గా రికార్డ్ అసిస్టెంట్ గా ఆర్డర్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



బషీరాబాద్, ఆగస్టు 18, మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం నాడు బిసి జెఏసి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బషీరాబాద్ బహుజనులు ఏకమై పోరాడితే హక్కులు సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర బీసీ కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ అన్నారు బిసి జెఏసి,అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.నూలి శుభప్రద్ పటేల్,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుశుక్రవారం ఈ సందర్భంగా కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ . అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దాయి సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి పోరాడిన మహనీయుడు అని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచారని అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిసి జెఏసి అధ్యక్షులు రాము గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,నాయకులు నరేష్ గౌడ్, బాన్సిలాల్,శ్రవణ్, నరేందర్ గౌడ్, శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు భాను, బాలు, శ్రీశైలం, విజయ్, సచిన్, సాయి కుమార్ , ప్రవీణ్ , పాల్గొన్నారు.

## బీటీ రోడ్ నిర్మాణంతో ప్రయాణ సౌలభ్యం

- ఎమ్మెల్యే చొరవతో నిధుల వరుద

యాలాల్, ఆగస్టు 18. మనం న్యూస్; సంగాయిగుట్ట తండా తొపెర్ల గడ్డ తండాలో బీటి రోడ్డు నిర్మాణంతో ప్రజలు కష్టాలకు దూరం గత ప్రభుత్వ హయాంలో దుస్థితిలో పల్లెలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల హంగులు సంతరించుకున్న తండాలు సర్పంచ్ లలితా బాయ్ సహాయ సహకారాలతో గ్రామంలో సకల హంగులు. ఎంపీపీ బాలేశ్వర గుప్తా.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని సంగాయిగుట్ట తాండలో 30 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను సర్పంచ్ లలితా భాయ్‌తో కలిసి ప్రా రంభించి మాట్లాడారు. సంగాయిగుట్ట తండా అనుబంధ గ్రామమైన తొపెర్ల గడ్డ తండా బీటీ రోడ్డు పనులను 90 లక్షలతో పూర్తి చేయను న్నమన్నారు. ఆ పనులను రెండు మూడు రోజుల్లో ప్రారంభించను న్నామన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతో గ్రామ అభి వృద్ధికి నిధులు తీసుకువచ్చామన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రా మాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రత్యేక కార్యా చరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజా క్షేత్రం లో అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ మండల అభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. భవిష్యత్తులో రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తూ మండల అభివృద్ధిలో పాలుపంచుకుంటానన్నారు. గ్రామ సర్పంచ్ లలితా బాయ్ నేతృత్వంలో గ్రామం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగం అధ్యక్షులు రాములు ఉప సర్పంచ్ కిషన్, గ్రామ డి ఈ కరుణాకర చారి, ఏఈ సంతోష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ



పరిగి, ఆగస్టు 18. మనం న్యూస్:టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామాలు ఎంత పురోగతిని సాధించాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డిఅన్నారు పరిగి మండలము జాపరపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని పనులను ప్రారంభించారు గ్రామ ప్రజలు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకుగాను గ్రామ అభివృద్ధికి మరిన్ని అభివృద్ధి నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల దగ్గర చందాలు వసూలు

- ఫ్యాన్, లైట్ల కోసం అంట!
- ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్



తాండూరు. ఆగస్టు 18. మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాన్లు లైట్లు ఫర్నిచర్ కోసం విద్యార్థుల దగ్గర చందాలు వసూలు చేసిన అధ్యాపకులపై చర్యలు తీసుకొని, ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల దగ్గర ఫ్యాన్ల ఫర్నిచర్ కోసం ఇద్దరు అధ్యాపకులు సుమారు 30 వేల రూపాయల వరకు చందాలు వసూలు చేశారని ఇట్టి వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ విద్యార్థి సంఘ నాయకుడు దీపక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకుడు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని వసతులు కల్పిస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు దగ్గర చందాలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. సుమారు 200 మంది విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేశారని ఫ్యాన్లు లైటింగ్ కోసం ఈ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. సుమారు రూ.30 వేలు వరకు వసూలు చేసారు అని,వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధించిన ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. అలాగే వసూలు చేసిన అధ్యాపకులతో పాటు విషయం తెలిసిన ప్రిన్సిపల్ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రిన్సిపాల్ గతంలో ఇలాంటి వాటికి సహకరించినట్లుగా తెలిసిందని అలాంటి ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ప్రిన్సిపల్ రాజా మోహన్ రావు మాట్లాడుతూ కొందరు అధ్యాపకులు విద్యార్థుల దగ్గర చందాలు వసూలు చేశారని వచ్చిన ఫిర్యాదు వాస్తవమే అని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరైన వసతులు లేవని గతంలో ఫర్నిచర్ కోసం ప్రభుత్వంకు నివేదిక ఇవ్వడం జరిగిందని అన్నారు. సుమారు 2000 గా విద్యార్థులు చదువుతున్న రని విద్యార్థులకు మౌలిక వసతులు సరిగా లేవని అన్నారు. దాతల సహకారంతోనే మౌలిక వసతులను సమకూర్చుకోవడం జరిగిందని ప్రభుత్వం కూడా సహకరించాలని అన్నారు.

## బహుజన రాజ్యాన్ని స్థాపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

- వికారాబాద్ జిల్లాలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



వికారాబాద్, ఆగస్ట్ 18, మనం ప్రతినిధి: రాజ్యాధికార దిశగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అధనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి 12 మందితో మొదలుపెట్టి 12 వేల మంది సైన్యాన్ని తయారుచేసి గెరిల్లా పోరాటం చేశారని ఆయన తెలిపారు. భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మహనీయులను గుర్తించి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, గృహలక్ష్మి పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను అనుసరిస్తూ రాజకీయంగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులు అంతరించే క్రమంలో వారిని ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత నివ్వడం జరుగుతుందని తెలిపారు. అట్టడుగున ఉన్న ప్రజలను ఆదుకునే దిశగా గీతా కార్మికులకు 2 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే గీత భీమ కింద 5 లక్షల రూపాయలను తమ కుటుంబాలకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి మద్యం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. జయంతి ఉత్సవాల్లో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఎంపీపీ చంద్రకళ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, దళిత, బహుజన సంఘాల నాయకులు సంగీతపు రాజలింగం, కృష్ణయ్య, జగదీష్, దత్తు, విట్టల్ , రమేష్ ,బందయ్య గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికారాబాద్ జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమంపై 5 కే రన్



వికారాబాద్, ఆగస్టు 18, మనం ప్రతినిధి: ఈనెల 19న ( శనివారం ) అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరు అవగాహనపై 5కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న 5 కే రన్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5కే రన్ వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి రోడ్డు నుండి ఆలంపల్లి రోడ్డు వరకు ఉదయం 6:00 గంటలకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 5కే రన్ ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యత, 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడం, ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాలలో 5కే రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో యువకులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు, మున్సిపల్ సిబ్బంది, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల అధికారులు వారి సిబ్బందితో పాల్గొనాలని అన్నారు. స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా 5కే రన్‌లో ప్లే - కార్డులు, స్లోగన్లతో పాటు, దేశభక్తి గీతాలాపనలతో డీజే ఏర్పాటు చేయాలన్నారు. ర్యాలీని పద్ధతి ప్రకారంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అధికారులు ట్రాఫిక్ సమస్యలలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అవసరమైన పారిశుధ్య పనులు, ర్యాలీలో పాల్గొనే వారికి త్రాగునీరు సదుపా యం కల్పించాలని మున్సిపల్ కమిషన ర్లను ఆదేశించారు. 5కే రన్ విజయ వంతంగా నిర్వహించేందుకు జిల్లా యు వజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంతరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ సమన్వయంతో పనిచేసి విజయాంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వెన్ను చూపని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- తాండూరులో వినాయక్ చౌరస్తా వద్ద
- పాపన్నగౌడ్కు విగ్రహానికి నివాళులు
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు
- కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్



తాండూరు, ఆగస్టు 18, మనం న్యూస్: వెన్ను చూపని వీరుడు వర్గాల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. కందుకూరి రాజ్ కుమార్తో పాటు సంఘం నేతలు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అభివర్ణించారు. కుల వృత్తులను ఏకం చేసిన మహోన్నతుడని అన్నారు. శివాజీ మహరాజ్ లాగా మొగులాయిలను, పెత్తం దారులను ఎదురించి బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శనీయుడని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు నాయికోడి జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌడ్, రాజన్ గౌడ్, బీసీ సంఘం బషీరాబాద్ అధ్యక్షులు నరేందర్, తాండూరు మండల అధ్యక్షులు బసంత్, గౌడ సంఘం నాయకులు బాబా గౌడ్, రాజేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, నాయకులు బస్వరాజ్, జగన్, విజయలక్ష్మి, సాయి, రాజు, మతీన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



పరిగి, ఆగస్టు 18 మనం న్యూస్: పరిగి మండలము గ్రామము నారాయణపూర్‌కు చెందిన లింగ గళ్ళ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయము తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేనందున తన అనుచరులు నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సర్పంచ్ బందయ్యా కిష్టయ్య పెంటయ్య యూసుఫ్ రాములు యాదయ్య అనంతయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



ఎల్బీనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్): ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ గౌడ్ యువకుల అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ నగర్ మెయిన్ రోడ్ హనుమాన్ దేవాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బహుజన కులాల జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించిన మహా నాయకుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిదగోని వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్, బి. మహేష్ గౌడ్, యాదగిరి, శివకుమార్, నందగిరి దినేష్ గౌడ్, శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్, కిట్టు, లింగస్వామి శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి: కార్పొరేటర్



ఎల్బీనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్): పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయా లని నిరసన తెలుపుతున్న శానిటేషన్ సిబ్బందికి మద్దతుగా సరూర్నగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన కార్యక్రమానికి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా హాజరై వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వేకువజామున ఉదయం ఐదు గంటలకు లేచి ప్రాణాలను లెక్క చేయకుండా రోడ్లను , వీధులను శుభ్రంగా చేస్తారని, ఇలాంటి కార్మికులకు పర్మనెంట్ చేయడానికి అధికార పార్టీ ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిశుభ్రమైన స్వచ్ఛతకు అవార్డులు వస్తున్నాయని చెప్పుకుంటున్న కేటీఆర్ ఈ పారిశుద్ధ కార్మికుల గొప్పతనం కాదా అని ప్రశ్నించారు. రానున్న కౌన్సిల్ సమావేశంలో ఈ శానిటేషన్ కార్మికులను పర్మనెంట్ చేయాలనే అంశం పై లేవనెత్తి తాము తెలిపిన డిమాండ్ నెరవేరే దాకా మా పోరాటం ఆగదని తెలిపారు. రాష్ట్రములో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పనిసరిగా కార్మికులను పెర్మనెంట్ చేసే బాధ్యత బీజేపీ తీసుకుంటుందని తెలిపినారు.

## సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వాజేడు, ఆగస్టు 18, మనం న్యూస్ : సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు వైద్యాధికారిని జ్ఞానస మొరుమూరు, ప్రగల్లపల్లి ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వాజేడు మండలంలో మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో గల మరుమూరు, ప్రగల్లపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రజా ఆరోగ్య శిబిరం నిర్వహించి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేశారు. ఈ వైద్య శిబిరంలో గర్భవతులను, జ్వరంతో బాధపడుతున్న వారినీ పరీక్షించి తగు మందులు పంపిణీ చేశారు. వర్షాకాల సమయంలో ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని, ఆరు బయటకు వెళ్ళేటప్పుడు పాములు, పెనవేసుకున్నట్టు తేళ్లు, బారి నుండి రక్షించుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ పాము, తేలు, కాటుకు గురి అయినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ శిబిరంలో బాలింతల ముగ్గురు,, గర్భవతులు ఆరుగురు, క్షయ వ్యాధిగ్రస్తులు ఇద్దరు, మధుమేహం వ్యాధిగ్రస్తులు 12 మంది, రక్తపోటు ఆరుగురికి తగిన మందులు పంపిణీ చేయగా, ఆర్డిటి పరీక్షలు 12 మందికి రక్తపూత సేకరణ9మందికి, వైద్య సేవలను అందించినట్లు హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి తెలియజేశారు

# మొఘల్ పాలకుల గుత్తాధిపత్యాన్ని ఎదిరించిన యోధుడు : మంత్రి

సూర్యాపేట ఆగస్టు 18 మనం ప్రతినిధిః నాటి మొఘల్ పాలకుల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి, బహుజనుల కోసం పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్న 173వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పాపన్న సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడని పేర్కొన్నారు. తన స్నేహితులు 12 మందితో గెరిల్లా సైన్యం, అటు నాటి స్థానిక దొరల, జమీందార్ల, మొఘల్ సైనికుల దాడులను ఎదిరించి శత్రువులకు చమటలు పట్టించాడని పేర్కొన్నారు. శత్రు దుర్భేధ్యమైన ఎత్తైన కోటకట్టడాలను నిర్మించాడని తెలిపారు. సైనికులు వసులు చేసిన శిస్తును తిరిగి గ్రామాల్లో పేదలకు పంచిపెట్టాడని చరిత్ర చెబుతుందని అన్నారరు. పాపన్న చేసిన ధైర్య సహసాలను నేటి ప్రజలకు తెలిసే విధంగా పాపన్న జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### కారుణ్య నియమాకాల ఉత్తర్వులను అందజేసిన మంత్రి

కారుణ్య నియమాకాలతో వివిధ శాఖలలో ఉద్యోగాలను పొందిన 34 మందికి జిల్లా కేంద్రంలోని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతులమీదుగా తన క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారిలో ప్రధాన భూమిక ఉద్యోగులే పోషిస్తారని, వృత్తిని బాధ్యతగా నిర్వహిస్తు ప్రజల్లో మన్నన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయ్యారి బామ కలుపు మొక్కపై అవగాహన



త్రిపురారం, ఆగస్టు 18 (మనం న్యూస్)ః త్రిపురారం మండలం కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ నందు వయ్యారి భామ కలుపు మొక్కపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్ ,పల్లవి, వయ్యారిభామ కలుపుతో పంటకు వాతావరణం మానవాళిలో జరిగే నష్టాలను వివరించారు వయ్యారిభామ పంట పొలాలలో పోషకాలను తీసుకుని ప్రధాన పంటకు అందకుండా చేసి దిగుబడిని తగ్గిస్తాయని సూచించారు. ఇంటి పరిసరాలలో పెరిగే పుప్పడినే విడుదల చేయడం వలన దగ్గు, అస్తమ, శర్మ, సంబంధిత వ్యాధులు చెలరేగుతాయని తెలిపారు. కాబట్టి పూత దశకు రాకముందే వయ్యారిభామ కలుపు పీకి పారేయాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్ర పరిసరాలలో ఉన్న కలుపును తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాది పాలెం, జప్తివీరప్ప గూడెం గ్రామాలకు చెందిన దాదాపు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



బీబీనగర్: ఆగష్టు18, (మనం న్యూస్): మండలంలోని అన్నంపట్ల, నెమరగోముల(దాయర) గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, నాయకులు ఆముదాల పాండు గౌడ్, సదాక్, ఆముదాల శ్రీధర్, పంజాల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం- అస్తవ్యస్తం

- డ్రైనేజీ కాలువలు లేక రోడ్ల వెంట పారుతున్న మురుగునీరు
- దోమలకు ఆలవాలంగా మురుగునీటి కాలువలు



వేములపలి, ఆగస్టు 18( మనం న్యూస్) : మండల పరిధిలోని బుగ్గ బాయ్ గూడెం అపరిశుభ్రతకు కేరాఫ్గా మారింది. సుమారు 300 కుటుంబాలకుపైగా నివాస ముంటున్న గ్రామంలో చెత్తను సేకరించడంలో గ్రామపంచాయతీ నిర్లక్ష్యం ప్రదర్శించడంతో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది . దీనికి తోడు డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాటు ప్రధాన రహదారి వెంట మురుగునీరు పారడంతో వాహనదారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. పలు వీధుల్లో మురుగు కాలువలు సైతం అరకొరగా ఉన్నాయి. మురుగనీటి కాలువలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి దోమలకు నిలయాలుగా మారాయి. ఫలితంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని వాపోతున్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో స్వచ్ఛభారత్ మొదటిగా చెప్పవచ్చు. ఇందులో భాగంగానే ప్రతి పల్లెనూ, శుభ్రంగా ఉంచి రోగాలు లేని రాష్ట్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆశయాలకు గ్రామపంచాయతీ సర్పంచ్ తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వం గ్రామాలను, శుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తడి చెత్త పొడి చెత్త ను సేకరించిన వ్యర్థాలను, చెత్తను తరలించడానికి కోట్ల రూపాయలను ఖర్చు చేసి వాహనాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామానికీ చెత్త సేకరణ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇన్ని వసతులు కల్పించినప్పటికీ అటు అధికారులు కానీ, ఇటు ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోక పోవడంతో మురుగునీటి కాలువలను కొనేళ్లుగా శుభ్రం చేయకపోవడంతో కాలువల్లో చెత్తా, చెదారం పేరుకుపోయి ఎక్కడ నీరు అక్కడ స్తంభించిదోమలకు ఆవాసాలుగా మారాయి. దోమల బెడద అధికమై విషజ్వరాలు ప్రబలితే తమ పరిస్థితి ఏంటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా పన్నులు వసూలు చేసే గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడం, డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం దారుణమని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు చెత్తతో పాటుగా, డ్రెయినేజీలు శుభ్రం చేసి సీజనల్ వ్యాధుల నివారణ కోసం పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## యాదాద్రి కోపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏటీఎం కేంద్రం ఏర్పాటు

- ప్రారంభించిన సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్



బీబీనగర్, ఆగస్టు18, (మనం న్యూస్) : యాదాద్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ గోసుకొండ సంజీవరావు, సీఈవో గొలనుకొండ రాంబాబు, డైరెక్టర్లు పోతంశెట్టి రవీందర్, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, నరసింహ ధర్మయ్య, తాళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



చిట్యాల, ఆగష్టు 18( మనం న్యూస్ ):చిట్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి. పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం మండల అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్. చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 377వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో చిట్యాల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు శకుస్థాపన పనులు మొదలు పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాపన్న గౌడ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బంధు పథకలో గౌడ సామాజిక వర్గాన్ని చేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞప్తులు వస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రేగులగడ్డ నరసింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పంతంగీ కరుణాకర్ గౌడ్, పబ్బతి సత్యనారాయణ గౌడ్, కూనూరు మల్లేష్ గౌడ్, మారగోని రమేష్ గౌడ్, దంతూరి సైదులు గౌడ్, మేకల సురేష్ గౌడ్ మేకల అంజన్ కుమార్ గౌడ్, కూనూరు మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా పాపన్న జయంతి వేడుకలు



సూర్యాపేట టౌన్ ఆగస్టు 18 మనం న్యూస్ః బహుజనుల హక్కుల కోసం మొఘలుతో, స్థానిక దొరలు, జమీందార్ల ఆగడాలను ఎదిరించి పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న 373 జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి నాయకులతో కలిసి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పాపన్న పోరాటం నేటి యువతకు హక్కులు సాధించుకునేందుకు మార్గదర్శమని, ఆయన జీవితం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసమేనని అన్నారు. అనంతరం పట్టణంలోని 17వ వార్డులో గడపగడప కాంగ్రెస్, యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలలో విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, శనగాని రాంబాబు, నేరేళ్ల మధు, గొపగాని గిరి, గోవర్ధన్, నామా ప్రవీణ్, రమేష్‌నాయుడు, యాట ఉపేందర్, వల్దాస్ దేవేందర్, సైదులు ముదిరెడ్డి రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తి మండల పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.... నాటి రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి తన పోరాట పటిమతో విజయాన్ని సాధించిన వీరుడు పాపన్న పేర్కొన్నారు. నేటి తరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గునగంటి రాములు, కటికం వెంకటేశ్వర్లు, పరమేష్, రవికూమార్, సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న, సంతోష్, జలేందర్, తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సర్దార్ సర్వాయిపాపన్న 373 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... నాటి దొరలు, జమీందార్లు, భూస్వాములను ఎదిరించి తాను ఏర్పాటు చేసుకున్న కోట చుట్టు ఉన్న ప్రాంతాలలోని ప్రజలకు ఏలాంటి కష్టాలు రాకుండా తన మిత్రులతో కలిసి పోరాటం చేసిన ఘనుడు పాపన్న అని పేర్కొన్నారు. ఆయన నేటి తరం యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేష్‌గౌడ్, గిలకత్తుల రమేష్, వీరమల్లు, శ్రీనివాస్, శ్రీకాంత్, పుల్లయ్య, వెంకన్న, సురేష్, లింగయ్య, శ్రావణ్ కూమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



బీబీనగర్ ఆగష్టు18, (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు మండల కేంద్రంలో పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ సంఘం నాయకులు, సినీ నటుడు పంజాల జైహింద్ గౌడ్, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్ లు పాల్గొని పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, బహుజనుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, టంటం జహంగీర్, పంజాల వెంకటేష్ గౌడ్ , పంజాల సత్తయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, బండారి ఆగమయ్య గౌడ్, కొంతం లింగయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, చెరుకు బాలరాజ్ గౌడ్, సుర్వి వేణు గౌడ్, కాసుల సత్తయ్య గౌడ్ , ఓరుగంటి శ్యామ్ గౌడ్, తాళ్ల జంగయ్య గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, కాసుల రఘు గౌడ్, రాళ్లబండి మహేష్ గౌడ్, పంజాల గణేష్ గౌడ్, పంజాల లాలయ్య గౌడ్, రమేష్ గౌడ్, కాసుల సాయి గౌడ్, కసగొని ఆంజనేయులు గౌడ్, పంజాల ఎల్లయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బుయ్య సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

కోదాడ, ఆగష్టు 18 (మనం న్యూస్)ః పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తా వద్ద పాపన్న గౌడ్ 373 వ జయంతిని శుక్రవారం విగ్రహ కమిటీ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణలో స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసి,దక్కన్ రాజ్యంపై డిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర బావుటా ఎగరవేసి 8 నెలల కాలం పరిపాలించిన బహజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పుట్టుక సాధరణ మైనా ఆయన జీవించిన కాలం అసాధరణమైన వ్యక్తి గా కాకుండా బహుజన శక్తిగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్‌సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి మొదట్లో కుల వృత్తి గీత వృత్తినే స్వీకరించారు.కాని 17 వ శతాబ్దంలో మొగల్ భూస్వామ్య,పెత్తందార్ల పునాదులు ప్రజలను పీడిస్తున్నాయి. ఈ పరాయి పాలనలో బానిసలుగా బతకడం కంటే స్వయం పాలన చేసుకుందాం అని పాపన్న ఆలోచన చేశాడు.గీత వృత్తిలో నాయకత్వ లక్షణాలు ఉన్నాయి.అనేక కులాలను సమన్వయం చేయడమే కల్లు గీత వృత్తి లక్షణంఅనుకున్నాడు.మొగలు రాజరికపు పునాదుల్లో సామ్యవాదాన్ని స్థాపించటమే లక్ష్యంగా ప్రకటించుకు న్నాడు. కల్లు గీత కత్తి పట్టిన చేతులు రాజ్యాదికార ఆయుధాన్ని ధరించి కులం, మతం,వర్గ బేధం లేని అనేక మందితో సైన్యాన్ని తయారుచేసి మొగలు రాజరికపు పునాదులు కదిలించాడు పాపన్న గౌడ్.భూస్వా ములను, పెత్తందార్ల ను ఎదురించి అణగారిన వర్గాల ప్రజలను సైనికులుగా తయారు చేసుకుని స్థానికంగా కోటలను తాటికొండ, ఖిలాషాపురం వేముల కొండ, భువనగిరి, సర్వాయిపేట వరంగల్ లాంటి ప్రాంతాల్లో కోటలు నిర్మాణం చేసుకుంటు మొత్తం 33కోటలను నిర్మించి 12 వేల మంది సైన్యం తో మొగలు సామ్రాజ్యంపై యుద్ధం ప్రకటించి స్వయం పాలన జెండా ఎగురవేసాడు.ఈ కార్యక్రమంలో చిలుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ సైదయ్య గౌడ్,కోదాడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ గౌడ్ (వెంకటేశ్వర్లు),ఒకటో వార్డ్ కౌన్సిలర్ అలవాల అపర్ణ,వెంకట్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సంపేట ఉపేంద్ర గౌడ్,నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ గౌడ్,న్యాయవాది ఉయ్యాల నరసయ్య,పుట్టా వెంకటేష్ గౌడ్,గాలి శ్రీనివాస్ గౌడ్,పోలంపల్లి ఎల్లగౌడ్,బాలెబోయిన శ్రీనివాస్,బండి శ్రీను,మేకపోతుల సత్యానారాయణ గౌడ్,అనంతుల మహేష్ గౌడ్,సంపెట నరేష్ గౌడ్‌గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



గుండాల, ఆగష్టు 18(మనం న్యూస్)ః బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల ను శుక్రవారం రోజున మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పల వురు పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ పాల్గొని మాట్లాడుతూ దొరల అరాచకాలను మోగులాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన యోధుడు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన దిశాలి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి షర్ఫుద్దీన్ సూదగాని రామచంద్రు పొడిచేటి వెంకన్న గిరి కత్తుల శ్రీనివాస్ పరుశరాములు మల్లయ్య బాలరాజు సోమయ్య గూడ మధుసూదన్ చంద్రయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం

గుండాల, మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన ఎండి చాంద్ మియా శుక్రవారం రోజున గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేవూరి వెంకన్న సర్పంచ్ దార సైదులు ఉప సర్పంచ్ కాశీ మంజుల ఎండి యాహూబ్ సోమన్న భూషణం పరుశరాములు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## బండారు బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



మునుగోడు ఆగష్టు 18(మనం న్యూస్) : మండల కేంద్రంలోని రామకృష్ణపురం గ్రామానికీ చెందిన బిఅర్‌యస్ నాయకులు బండారు శ్రీనివాసు తండ్రి బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎంపీపీ కర్ణాటక స్వామి యాదవ్ శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళల ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు మండల పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం అంజయ్య ఎడవెల్లి సురేష్ రావిరాల కుమార్ స్వామి పెరమళ్ళ ప్రణయ్ వార్డ్ మెంబర్ సంపంగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న పౌరుషం ఆదర్శంగా రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18 (మనం న్యూస్): సర్వాయి పాపన్న పోరాట పటిమ, పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. బహుజనులు, అణగారిన పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన మహానుభావులు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అలుగునూర్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పోరాట యోధులను, మహనీయులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ పోరాట యోధులను, మహనీయులను బాహ్య ప్రపంచానికి తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. ఆయన చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపే విధంగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బిసి సామాజిక వర్గంలోని అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



రెడ్డ వేణి మధు, బిఆర్ఎస్ నాయకులు కలర్ సత్తన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల శ్రీనివాస్ గౌడ్, గోప జిల్లా అధ్యక్షులు అమరగోని నర్సయ్య గౌడ్, గోప కార్యదర్శి జక్కని మల్లేశం గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు దూలం సంపత్ గౌడ్, తాల్లపల్లి హరి కుమార్ గౌడ్, జక్కని వీర స్వామి గౌడ్, తాల్లపల్లి ఎల్లాగౌడ్, గణపతి గౌడ్, కార్పొరేటర్లు శారద, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం

- విశేష అలంకరణలో దుర్గాభవానీ



కరీంనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్): శ్రావణమాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృ తాభిషేకం, విశేష హారతులు, ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురా ణం మహేశ్వర శర్మ అమ్మవారికి అభిషేకం చేసి, విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నమోదు చేసుకున్న భక్తుల పేర్లు, గోత్రనామాలతో కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పిం చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన నీరాజన సేవలో 300 మంది సువాసినీలు పాల్గొని నెయ్యి దీపాలతో అమ్మవారికి హారతులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమ ల్ల తిరుపతి, ముక్క ప్రభాకర్, శానగొండ మధుసూదన్తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు గ్యాస్ సిలిండర్, స్టవ్ వితరణ



లక్షెట్టిపేట్, ఆగస్టు 18, (మనం న్యూస్): మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామానికి చెందిన లచ్చువ్వ అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళకు శ్రీ శివసాయి గణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో ఇండేన్ గ్యాస్ సిలిండర్‌తో పాటు గ్యాస్ స్టవ్‌ను శుక్రవారం అందించారు. వినాయక్‌రావు కుమారులు రవి చరణ్, సాయి చరణ్ ల ఆర్థిక సహాయంతో సదరు మహిళకు గ్యాస్‌స్టవ్‌తో పాటు సిలిండర్‌ను పంపిణీ చేశారు. అలాగే శ్రీ శివసాయి గణేష్ సేవాసమితి ఆధ్వర్యంలో నాలుగు నెలలు నెలకు వెయ్యి రూపాయల చొప్పున కిరాణం సరుకుతో పాటు వెంకట్రావుపేట సమితి వచ్చే నెల గ్యాస్ రీఫిల్ డబ్బులు ఇస్తామని తెలిపారు. రెండు నెలల తర్వాత గ్యాస్ రీఫిల్ మా సమితి చెల్లింస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివసాయి గణేష్ సేవ సమితి అధ్యక్షులు, వినాయక రావు, ఆయన కుమారులు, కాంద్రపు లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 18, (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. కోనాయిపల్లిలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు శ్రీనివాస్ హాజరై, పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల కళ్ళలో వెలుగులు

- సంతోషం నిండేలా సంక్షేమ పథకాలు
- మంత్రి గంగుల కమలాకర్





కరీంనగర్‌బ్యూరో, ఆగస్టు 18, (మనం న్యూస్): నేతన్నల కళ్ళలో వెలుగులు నింపి వారి జీవితాల్లో సంతోషాలను పంచేలా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వి కన్వేషన్ హాల్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వారోత్సవాల కార్యక్రమంలోమంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేతన్నల కళ్ళలో వెలుగులు నింపి వారి కుటుంబాలలో సంతోషాలు నిండాలని, ఎక్కడా ఏ నేత కార్మికుడు ఆత్మహత్యలకు పాల్పడకూడదనే దృఢనిశ్చయంతో, తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరగాలే, పెరిగిన సంపద పేదలకు అందాలే అని, రాబోయె రోజుల్లో కులవృత్తలపై ఆదా రపడ్డ నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన విధానంతో ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు వస్త్రాల కొరకు వాడే రసాయనాలను తమిళనాడు నుండి తీసుకురావడంతో కేసుల పాలయ్యే స్థితి నెలకొందన్నారు. చేనేత మిత్ర పథకం తీసుకువచ్చి నేరుగా బ్యాంకు ఖాతాలో 3వేల రూపాయలను జమచేయడం జరుగుతుందని తెలిపారు. రైతుబంధు పథకం మాదిరిగా నేతన్నల జీవితాల్లో బరోసా కలిగించే విదంగా నేతన్నబందు పథకాన్ని తీసుకువచ్చి 5లక్షల భీమా వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 36 వేల మంది నేత కార్మికులను ఈపథకంలో చేర్చడం జరిగిందన్నారు. పావలవడ్డి ద్వారా 12 శాతానికి 3శాతం లబ్దిదారులు భరిస్తే మిగిలిన 9శాతం ప్రభుత్వమే కడుతుందన్నారు. నేత కార్మికుల ద్వారా దసరా, దీపావళి పండుగలకు పేదలకు పంచే చీరలతో ఉపాది పెరిగిందన్నారు. చేనేత, బడుగు బలహీన వర్గాలకు చేయూత నందించేలా గొప్ప గొప్ప పథకాలను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిఒక్కరికి ఉపాధి ఉండాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలు, కుల వృత్తుల ద్వారా చేయూతనందించడం జరిగిందన్నారు. తెలంగాణలోని కోకాపేటలో పద్మశాలి కుల సంఘం కొరకు 2 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి 2 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంతి కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి,1లక్ష116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. కేసిఆర్ కిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నేతన్నకు చేయుత పథకం ద్వారా 6,82,58,952 చెక్కును, చేనేత మిత్ర పథకం ద్వారా 5,30,19,650 చెక్కును, పావలావడ్డి పథకం ద్వారా 2,98,39,600 చెక్కును, క్యాష్ క్రెడిట్ ద్వారా 3,63,00,000 చెక్కులను అందజేశారు. అనంతరం కొండాలక్ష్మణ్ బాపూజి అవార్డు గ్రహీతను సత్కరించి, ముగ్గురు నేతన్నలను ఐడి కార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ డైరెక్టర్ అలుగు వర్షిని,నగర మేయర్ వై. సునీల్ రావు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. బి. గోపి , అడిషనల్ డైరెక్టర్ పి. వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, చేనేత జౌళి శాఖ ఆర్డిడి అశోక్ రావు,ఏడి సంపత్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పద్మశాలి సంఘం నాయకులు మెతుకు సత్యం, వాసాల రమేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామచంద్రం అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి



కరీంనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్): సర్వాయి పాపన్న స్ఫూర్తిని వారి ఆశయాలను ముందుండి పని చేయవలసిన సమయం వచ్చిందని అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి పిలుపునిచ్చారు .జిల్లా కేంద్రంలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషా పూర్ గ్రామంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాడు పశువుల కాపరిగా పని చేసి నాటి భూస్వామ్య పెద్దదారుల పోకడలను తట్టుకోలేక సొంతం సైన్యం ఏర్పాటు చేసి భూస్వాములు జాగిర్దారులకు వ్యతిరేకంగా మహా ఉద్యమాన్ని నడిపి ఎన్నో రాజ్యాలను ఆక్రమించి గోల్కొండ కోటపై జెండా ఎగరేసి బహుజనుల వీరత్వాన్ని తెలియజేసిన మహోన్నత గొప్ప వ్యక్తి అని తెలిపారు. బహుజనుల కోసం నిరంతరం తన జీవితాన్ని త్యాగం చేసి ఎంతోమందిని భూ స్వామ్య పెత్తందారుల కబంధహస్తాల నుండి బయటకు తీసుకువచ్చి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత అభ్యుదయ వాది సర్వాయి పాపన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు పెద్దెల్లి శేఖర్, ముత్యాల విజయ్ కుమార్ చొప్పదండి అసెంబ్లీ అభ్యర్థి జిల్లా కార్యవర్గ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, ఎలగందుల ఆనంద్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం

- శ్రావణమాస పూజలు, పండగల నిర్వహణలకు ఏర్పాట్లు



కరీంనగర్, ఆగస్టు 18, (మనంన్యూస్): నగరంలోని మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో శ్రావణ మాస పూజలు, పండుగలను వైభవంగా నిర్వహించడానికి తగిన ఏ ర్పాట్లు చేశారు. శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవర్లకు అభి షేకం నిర్వహించగా, మహిళలు అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పిం చుకొని, వాయినాలు ఇచ్చుకున్నారు. సాయంత్రం లక్ష్మి పూజలో పా ల్గొని సుహాసినులు అధిక సంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా దేవాలయంలో ఈ నెల 21 సోమవారం రోజున నాగ పంచమి సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ అనం త నాగేంద్ర స్వామి పూజ, అభిషేకాలు,25 శుక్రవారం రోజున వరల క్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 4:30 గం.లకు అమ్మవార్లకు అభిషేకం, ఒడి బియ్యం సమర్పణ, దర్శనంసాయంత్రం 6 గం.లకు వరల క్ష్మీ వ్రతం, సామూహిక కుంకుమ పూజలు, 28వ తేదీ సోమవారం రోజున రుద్రాభిషేకం,31న రాఖీ పౌర్ణమి,సెప్టెంబర్ 3న, ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి హోమం, సాయం త్రం 5 గం. లకు స్వామివారికి ఫల పంచామృతాభిషేకం,సెప్టెంబర్ 6 న బుధవారం రోజున కృష్ణాష్టమి సందర్భంగా సాయంత్రం 6 గంట లకు శ్రీ కృష్ణాష్టమి పూజలు,సెప్టెంబర్ 7న, గురువారం రోజున శ్రీ రుద్ర సహిత చండీ హోమం చేపట్టనున్నారు.శ్రావణ మాసం సంద ర్భంగా సమస్త భక్తులందరూ పూజ కార్యక్రమాలలో పాల్గొనీ, అమ్మ వార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కూరగాయల మార్కెట్‌లో పర్యటించిన రాజ్ ఠాకూర్



గోదావరిఖని, ఆగష్టు 18, (మనం న్యూస్): గోదావరిఖని కూరగాయల మార్కెట్లోకాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారస్తులను కలిసివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని వ్యాపారస్తులను కోరారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా జయంతి వేడుకలు



చిగురుమామిడి, ఆగస్టు18, (మనంన్యూస్): మండల పరిధిలోని, సుందరగిరి, ముల్కనూర్, రేకొండ, వివిధ గ్రామాలతో పాటు చిగురుమామిడి మండల కేంద్రంలోని గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ ఆద్వర్యం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి373వ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో గ్రామ గౌడ సంగం అధ్యక్షులు విజ్జగిరి గౌడ్ ముల్కనూర్ గౌడ సంఘం అధ్యక్షులు పైడిపల్లి చంద్రయ్య, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గౌడ్,పులి పరశురాం గౌడ్ కక్కర్ల వెంకటేశం, బొమ్మగాని రాజు, కక్కర్ల ఆంజనేయులు, రవీందర్ బుర్ర పరిశ్రమలు గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, గట్టు బుచ్చయ్య గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, వెంకటేశం గౌడ్ ,గట్టు ముంజ ప్రకాష్ గౌడ,మొగిలి గౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, బూరుగు రాజయ్య గౌడ్, తాళ్ల పెల్లి కుమార్ గౌడ్, బండారుపల్లి రాజు గౌడ్, సుధాగోని రాజు గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, రాజయ్య గౌడ్, దేశిని కుమార్ గౌడ్, గుడాల సంపత్ గౌడ్ ,బుర్ర లక్ష్మణ్, బండారుపల్లి రాయమల్లు, వివిధ గ్రామ గౌడ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు,


## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



కరీంనగర్, ఆగస్టు 18, (మనం న్యూస్): జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో సర్దార్ సార్వాయి పాపన్న గౌడ్ గారి 373 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి జీవిత చరిత్ర గురుంచి విద్యార్థులచే ప్రసంగాలు ఇప్పించారు. మహనీయుల జీవితాలపై పోటీ పరీక్షలలో ప్రశ్నలు వస్తున్నాయని వారి జీవిత చరిత్రలను తెలుసుకుని మననం చేసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు ఉందని అన్నారు, అధికారికంగా కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, రాజు, మల్లెంకి శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, జి ల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, దూలం సంపత్ గౌడ్, కరబూజ తిరుపతి గౌడ్, యెల్ల గౌడ్, వడ్లకొండ పర్శురాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 8706 మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని వీక్షించారు

- జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు



కరీంనగర్ ఎడ్యుకేషన్, ఆగస్టు 18 (వనం న్యూస్): జిలాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల కోసం గాంధీ చిత్రాన్ని ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర, సాయి క్రిష్ణ శ్రీనివాస, మమత, తీరందజ్, తిరుమలథియేటర్ లలో, హుజరాబాద్‌లో నటరాజ్, అన్నపూర్ణ, జమ్మికుంటలోని అన్నపూర్ణ,మురళి, హరిత థియేటర్లలో, చొప్పదండిలో శ్రీనివాసథియేటర్ లో గాంధీ చిత్రాన్ని శుక్రవారం ప్రదర్శించగా 3356 మంది విద్యార్థినీ, విద్యార్థులు వీక్షించినట్లు జిల్లాలో ఇప్పటి వరకు 8706 మంది విద్యార్థులు గాంధీ చిత్రం వీక్షించి నట్లు జనార్దన్ రావు తెలిపారు.

# వైద్య సేవలు ప్రజలకు తెలియాలి

- కలెక్టర్ శశాంక
- ప్రభుత్వాసుపతి సందర్శన

మహబూబాబాద్, ఆగస్టు 18, (మనం ప్రతినిధి): ప్రభుత్వ పరంగా నిరుపేదలకు అందించే వైద్య సేవలు ప్రజలకు తెలియాలని జిల్లా కలెక్టర్ శశాంక డాక్టర్లకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు లభించే వైద్య సేవలు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ కాంపౌండ్ పరిశీలిస్తూ హాస్పటల్ నిర్వహణ తీరును మెరుగుపరచాలన్నారు. ద్విచక్ర వాహనాలను ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న స్థలాన్ని ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు కేటాయించాలన్నారు.డాక్టర్లతో కలిసి ఆర్థోపెటిక్ వార్డును సందర్శించి పరిశీలించారు. చేపట్టబోయే మరమ్మతుల పనులకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు అనంతరం రోగులతో కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నా



యని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు.ఆసుపత్రిలో పరిశుభ్రతను పరిశీలిస్తూ పద్ధతి పాటించాలన్నారు చిన్నచిన్న మరమత్తులను చేపట్టి రోగులకు సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా



ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ బానోత్ వెంకట రాములు ఆర్ ఎం ఓ డాక్టర్ వైదేహి ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి



గార్ల, ఆగస్టు 18, (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడని ఆయన పోరాట పటిమను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని గార్ల గౌడ సంఘం అధ్యక్షులు మండ రవి గౌడ్ కోల కుమార్ గౌడ్‌లు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి పురస్కరించుకొని గార్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో గౌడ కులస్తులతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. 300 వందల సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనం వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక గౌడ కులానికే కాకుండా బిసి సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని పెత్తందారులను ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నారని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, తోడేటి విజయరాముడు గౌడ్, కందునూరి శ్రీనివాస్ గౌడ్, బూర్న రాము గౌడ్, సతీష్ గౌడ్, వెకటరాజ్యం గౌడ్, సమ్మయ్య గౌడ్, వీరన్న గౌడ్, నాగేశ్వరరావు గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం తహశీల్దార్‌గా భగవాన్ రెడ్డి




బయ్యారం, ఆగస్టు 18, (మనం న్యూస్): బయ్యారం నూతన తహశీల్దార్‌గా భగవాన్ రెడ్డి శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన భద్రకాళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అటాచ్డ్ పై వెళ్లగా వారి స్థానంలో భగవాన్ రెడ్డి బదిలీపై బ య్యారం వచ్చారు.

## వీరబద్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా మహంకాళి భూపతి



తొర్రూర్, ఆగస్టు 18, (మనం న్యూస్): తెలం గాణ రాష్ట్ర వీరబద్రి య కుల సంఘం రాష్ట్ర అధ్య క్షునిగా తొర్రూర్ పట్టణా నికి చెందిన మహంకాళి భూపతి శుక్రవారం మల్లా పూర్‌లోని అంబేడ్కర్ భవ న్లో జరిగిన ఎన్నికల్లో ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర బద్రియ కుల సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారున న్ను గుర్తించి ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా కుల సంఘం బా ధ్యుల కు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అంద జేస్తానని తెలిపారు.

## బాంక్వెట్ హాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి



హనుమకొండ టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 66 వ డివిజన్ హసన్‌పర్తి (నల్ల గుట్ట) దగ్గర నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి బాంక్వెట్ హాల్ ని బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్

తొర్రూరు, ఆగస్టు 18 (మనం న్యూస్): నాటి మొగలుల పరిపాలన కాలంలోనే బహుజన రాజ్యం కోసం పరితపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో గౌడ కులస్తులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బూరుగు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ. పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోని రాజ్యాదికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. 300 వందల సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనం వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక గౌడ కులానికే కాకుండా బిసి సామాజిక వర్గానికి మరియు అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నారని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొండ యాకన్న గౌడ్, జర్నలిస్టు రమేష్ గౌడ్, వెంకటాపురం గౌడ సర్పంచ్



నిమ్మల సాయిలు గౌడ్, గౌడ పెద్దలు రాయిపల్లి నారాయణ గౌడ్, నలమాస వీరబాబు గౌడ్, బోలగాని సురేందర్ గౌడ్, కోరుకొప్పుల కొమురయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ కృషి చరిత్రలో నిలిచిపోతుంది

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్, ఆగస్టు 18, (మనం న్యూస్): కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ నిర్మాణ స్ఫూర్తితో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాడే పోరాడడం గొప్ప విషయమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గౌడ కౌండిన్య సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సహకార పరపతి సంఘల అధ్యక్షులు టి.హేమాద్రి గౌడ్, నాగపురి అశోక్ గౌడ్ కె. కుమార్ గౌడ్ ల అధ్యక్షతన నిర్వహించిన₹ సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవాన్ని ధీరత్వాన్నికి సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకన్నారు. తెలంగాణ స్వయం పాలనలో సబ్బండా వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం వేలాది మంది దళిత బహుజన బిడ్డలకు నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా స్వరాష్ట్రంలో పాపన్న గౌడ్ ఆశయాలను అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్. ృఖ్కి. వెంకటేశ్వర బాబు. మున్సిపల్ ఛైర్మెన్. మంగళపల్లి. రామ చంద్రయ్య, జడ్పీటీసీ. మంగళపల్లి. శ్రీనివాస్, సొసైటీ ఛైర్మెన్ హరిప్రసాద్ రావు, పిఆర్ స్టేట్ డైరెక్టర్ లింగాల వెంకట నారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి,బియర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు,గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర



శ్రీనివాస్ గౌడ్, శామకూరి ఐలయ్య. గోపా డివిజన్ అధ్యక్షులు. తాళ్లపల్లి. రమేష్ గౌడ్, ఐజ్జ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్. చీకటి శ్రీనివాస్ గౌడ్. గోపా మండల అధ్యక్షుడు రాయపల్లి యాకయ్య, తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు. గౌడ. కౌండిన్య,సర్దార్ సర్వాయి పాపన్న పరపతి సంఘ ప్రధాన కార్యదర్శి కోశాధికారులు మరియు గౌరవ గౌడ సంఘాలసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న ఎంపీడీవో

- బిఆర్ఎస్ కార్యకర్తలకే బీసీ బందు
- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య

నేలకొండపల్లి, ఆగష్టు 18 (మనం న్యూస్) : రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీబందు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బందు లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ నాయకులకు ఏజెంట్‌గా మారి అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా లబ్ధిదారుల వివరాలను కూడా చెప్పకుండా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు మాత్రం అధికారులు ఆ పార్టీ నాయకులు ముందస్తుగానే సమాచారం అందిస్తూ టిఆర్ఎస్ కార్యకర్తలకే బీసీ బందు అన్నట్లుగా ఎంపిక చేస్తూ నిజమైన లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్నారని విమర్శించారు. చివరకు లబ్ధిదారులకు బీసీబందు చెక్కులను పంపిణీ చేసే సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు మాటమాత్రమైన చెప్పకుండా ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇదే విషయమై స్థానిక ఎంపీడీవోను వివరణ కోరగా బీసీ బందు లబ్ధిదారుల ఎంపిక మొత్తం ఎమ్మెల్యే గారే చూస్తున్నారంటూ ఆయననే అడగాలంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం అధికారి అసమర్థతకు అద్దం పడుతుందని మండిపడ్డారు. పింఛన్లబ్ధిదారుల ఎంపికలో కూడా ఎంపీడీవో ఇలాగే వ్యవహరించారన్నారు. ఇటువంటి అధికారి పనితీరు నచ్చకనే ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రజా ప్రతినిధులు ఆందోళనకు దిగారని అయినా అతని వైఖరిలో ఏ మాత్రం మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించరని అదేమని అడిగితే మీరు బిఆర్ఎస్ సర్పంచి కాదు కదా అంటూ ఎమ్మెల్యే టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను మాత్రమే పిలవమన్నా



రని వేరే పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు సమాచారం చెప్పొద్దన్నారని తెలపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇటువంటి ఎంపీడీవో తీరుపై తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల వరకు ఇదే ఎంపీడీవో అధికారి కొనసాగితే ప్రశాంతంగా ఉన్న మండలం సమస్యాత్మకంగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీడీవో పనితీరుపై జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈవో ఇతర అధికారులకు ఫిర్యాదు చేస్తామని, చర్యలు తీసుకోకపోతే ప్రతిపక్ష పార్టీ శ్రేణులందరినీ సమీకరించి అఖిలపక్షంగా ఏర్పడి పెద్ద ఎత్తున ఆందోళన పోనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, దొనకొండ రామకృష్ణ, బచ్చలకూరి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు ఈపూరి శ్రీనివాసరెడ్డి దోసపాటి శేఖర్, ఉప సర్పంచ్‌లు లక్కం కొండలు, మాగం సైదులు, మేళ్లచెరువు నాగేశ్వరరావు, జంగం లక్ష్మినారాయణ, కాంగ్రెస్ అనుబంద సంఘాలైన ఎస్సీ, బీసీ కిసాన్ మైనారిటీ ఐఎన్టీయుసి మండల అధ్యక్షులు నాగేశ్వరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, చీనా ,టజు ఖాజా, గోపి, ఉపేందర్, సుభాన్, గరిదెపల్లి రామారావు, మారుతి కోటి తోళ్ళ బుచ్చాలు, మురళి, సత్యం మేస్త్రి, కందిమల్ల హరిబాబు, మక్తల రామకృష్ణ, బచ్చలకూరి మైసయ్య, గుండా బ్రాహ్మం, బాబు, రుషికేష్, కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ విగ్రహ పున : నిర్మాణానికి శంకుస్థాపన

- విగ్రహ నిర్మాణానికి 25వేల రూపాయలు వితరణ చేసిన హతిరాం నాయక్
- విగ్రహ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి
- తాళ్ళపల్లి కృష్ణ గౌడ్



గార్ల, ఆగస్టు 18(మనం న్యూస్): గత మూడు నెలల క్రతం ఇసుక లారీ గుద్దడంతో నెహ్రూ సెంటర్ లోని నెహ్రూ విగ్రహం ద్వంసం కావడంతో శుక్రవారంనాడు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహ పునః నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణానికి హతిరాం నాయక్ స్వచ్ఛందంగా 25 వేల రూపాయలను తన వంతుగా వితరణ చేశారు. విగ్రహ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కృష్ణ గౌడ్ కోరారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్, జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, సుందర్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు రవి, కోల కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాము, బిక్షపతి, కట్టా శ్రీనివాస్, మెరుగు వినోద, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 59 జి.ఓ లబ్ధిదారులు మూడు వాయిదాలలో నగదు చెల్లించాలి



మహబూబాబాద్, ఆగస్టు,18(మనం ప్రతినిధి): 125 గజాల పైగా ఇంటి స్థలము ఉన్న ప్రతి ఒక్కరూ 59 ప్రభుత్వ నియమ నిబంధనలు క్రింద 3 వాయుధాలలో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకో వచ్చునని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాకతీయ కాలనీలోని సిగ్నల్ కాలనీ లో 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద గుర్తించిన స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న నివాసితులతో నేరుగా కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఇండ్ల యజమానులైన యకయ్యతో కలెక్టర్ మాట్లాడుతూ 125 గజాలకు పైగా ఉన్న వారికి ముందుగానే నోటీస్ లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం 3 దఫాలుగా నగదు జమ చేసుకునేలా అంగీకారం తెలిపిందున ఇది చక్కని అవకాశంగా భావించాలన్నారు. జాప్యం చేయడం సరికాదన్నారు.ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన వారిని ముందుగా నగదు చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న నివాసితులు క్రమబద్ధీకరణ కొరకు 3దఫాలుగా చెల్లింపులకై ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, జిల్లా భూరికార్డుల సర్వే అధికారి నరసింహ మూర్తి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, సర్వేయర్ సంజీవ, 59 జి.ఓ. సెక్షన్ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మహా అన్నదానం



తొర్రూర్, ఆగస్టు 18, (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌడ జర్నలిస్టు ఆధ్వ ర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం మహా అన్నదా న కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఐజేయు జాతీ య కౌన్సిల్ మెంబర్ దూలం శ్రీనివాస్ గౌడ్. గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, నాగపురి అశోక్ గౌడ్‌లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని స్ఫూర్తితో సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే పోరాడడం మనకు నేర్పిన విద్య అని అన్నారు, గౌడులు అంతా ఐకమత్యంతో ఉండి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపాలని అన్నారు సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు .ఈ కార్య క్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, గోపా మండలాధ్యక్షులు.రాయపల్లి యాకయ్య గౌడ్, జర్నలి స్టులు చీకటి శ్రీనివాస్ గౌడ్, అండేా కృష్ణ, మెరుగు రమేష్ గౌడ్, నిమ్మల రవి గౌడ్, పులి సతీష్ గౌడ్, బోలగాని రవి గౌడ్, చీకటి వీరన్న గౌడ్, సుమంత్‌గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఇంటింటి సర్వే

- పరిశీలించిన ఆర్డీవో మంగీలాల్
- ఆన్లైన్ నమోదు ప్రక్రియపై అవగాహన



కరకగూడెం, ఆగస్టు 18, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ఇంటింటి సర్వే పనులను భద్రాచలం సబ్ డివిజనల్ అధికారి మంగీలాల్ శుక్రవారం పరిశీలించారు. కరకగూడెం మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి గృహ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేస్తున్న లబ్ధిదారులను ఇండ్లను పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వే పూర్తయిన లబ్ధిదారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భద్రాచలం సబ్ డివిజన్ వ్యాప్తంగా 29 వేల 360మంది దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. కింది స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాత వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో దరఖాస్తు దారిన దగ్గర నుండి పూర్తి వివరాలు సేకరించాలని ఆయన కోరారు. ఎంపీడీవో తాసిల్దార్ ఇద్దరు పరిశీలించి సంతకాలు చేయాలని వారికి సూచించారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా సర్వే నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్య ఎంపీడీవో శంకర్ ఎం పి ఓ నరేష్, కన్నాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి సుమారు 40 కుటుంబాలు

- ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా : ఎంఎల్ఏ మెచ్చా



దమ్మపేట, ఆగస్టు 18, (మనం న్యూస్) : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దమ్మపేట(మండలం), వడ్లగూడెం గ్రామానికి చెందిన సుమారు 40కుటుంబాలు బిఆర్ఎస్లో చేరాయి. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. చేరిన వారిలో కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ వలమాలిన నాగలక్ష్మి, పల్లె శ్రీను, పల్లె నాగు, వలమాల వెంకటేశ్వరరావు, అంబలై ,దొలయ్య,మల్లిక,స్వర్ణ,చందన తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తుతా సురేంద్ర రామకృష్ణ, రాజా తదితరులు ఉన్నారు.

## మనం కథనానికి స్పందన

- సర్వసభ్య సమావేశంలో ఎంఈఓను నిలదీసిన ప్రజాప్రతినిధులు..
- పిల్లల విద్యపై భరోసా కల్పించండి : ఎంపీపీ రేగా కాళిక
- ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తా : ఎంఈఓ వీరస్వామి

మనం ఎఫెక్ట్



కరకగూడెం, ఆగస్టు 18, (మనం న్యూస్): మనం తెలుగు దిన పత్రిక ప్రచురించిన ఉద్యోగం ఒకచోట నివాసం మరోచోట కథనానికి సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఎంపీపీ రేగా కాళిక విద్యాశాఖ అధికారులను నిలదీశారు. బడులు ప్రారంభించి మూడు నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు పంతుళ్లు పాఠశాలల్లో అందుబాటులో ఉండడం లేదని వారు తెలిపారు. సమయపాలనకు మంగళం పాడుతున్నారని వారికి వచ్చినప్పుడు వచ్చి వెళ్తున్నారని గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయిందని. పత్రికలలో వార్తలు ప్రచురిస్తున్న అధికారులు ఉదాశీనతతో ఉంటున్నారని వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వీరస్వామి మాట్లాడుతూ. కరకగూడెం పినపాక మండలాలలో ప్రాథమిక పాఠశాలలో సింగిల్ టీచర్స్ ఉండడంతో వారికి ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు వారి స్థానంలో వేరే వారిని సర్దుబాటు చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. గతంలో విద్యా వాలంటరీ వ్యవస్థ ఉండేదని వారి ద్వారా అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం జరిగేదని తెలిపారు. విద్యా వాలంటరీ వ్యవస్థ లేకపోవడంతో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం ఇబ్బందులుగా ఉంటుందని ఉన్నత అధికారుల దృష్టికి తెలియపరచి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని లేనిపక్షంలో వారి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన వారు సమయపాలన పాటించకపోవడం విద్యా వ్యవస్థ పనితీరుకు అడ్డం పడుతుందని ఏజెన్సీ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మీద నమ్మకంతో పాఠశాలలో వదిలి వెళ్తున్నారని ఉపాధ్యాయులు మాత్రం సమయానికి పాఠశాలకు రాకుండా వారు ఇష్టను సారంగా సారంగా వ్యవహరిస్తున్నారని ఉన్నత అధికారులు దృష్టి సారించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని ఆమె కోరారు. విద్యార్థులకు భవిష్యత్తు కోసం వార్త ప్రచురించిన మనం దినపత్రికకు అభినందనలు తెలుపుతున్నామని ఆమె అన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలి

- తహశీల్దార్లు, ఎంపిడిఓలకు కలెక్టర్ ఆదేశం



ఖమ్మం, ఆగస్టు 18, (మనం బ్యూరో) : గృహలక్ష్మి పథకం క్రింద సమర్పించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, ఎంపిడివోలతో గృహలక్ష్మి, బిసి బంధు, హరితహారం, బల్క్ భూ సమస్యలు, కళ్యాణలక్ష్మి, శాదిముబారక్, పోడు భూములు, ఎలక్టోరల్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గృహలక్ష్మి పథకం క్రింద 82280 దరఖాస్తులు అందినట్లు, 50 శాతం వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు తెలిపారు. క్షేత్ర పరిశీలన పారదర్శకంగా చేయాలన్నారు. ఆర్డీవోలు ఆమోదిత దరఖాస్తుల క్రాస్ చెక్ చేయాలన్నారు. బిసి బంధు క్రింద ఇప్పటికి 1500 మంది లబ్దిదారులకు రూ. లక్ష ఆర్థిక చేయూత అందించినట్లు ఆయన అన్నారు. ఆర్థిక చేయూత చెక్కులు అందించిన లబ్ధిదారులు, నెల రోజుల లోపు యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివో లు తనిఖీలు చేసి, యూసీలు సమర్పించాలన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద ఈ సంవత్సరం లక్ష్యంకు ఇంకనూ 10 లక్షల మొక్కలు నాటాల్సివుందని, లక్ష్యాన్ని ఈ వారంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 38 బల్క్ భూ సమస్యలు గుర్తించినట్లు, ఇట్టి సమస్యలకు సంబంధించి, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఇప్పటికే 2400 ఎకరాలకు సంబంధించి బల్క్ సమస్యలు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. 18-19సంవత్సరాల వయస్సు గల వారిని ఓటర్లుగా నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల వారిగా ఇపి రేషియో, జెండర్ రేషియోలపై దృష్టి పెట్టాలన్నారు. బూత్ లెవల్ అధికారుల ఖాళీల్లో క్రొత్త వారి నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని, క్రొత్త బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓ యాప్ను డౌన్లోడ్ చేసుకొని, ఉపయోగించేలా చూడాలన్నారు. నేడు నిర్వహించే నూతన ఓటరు నమోదు అవగాహన ర్యాలీ 5కె రన్లో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 2 వేల 5 వందల మంది యువ ఓటర్లను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. 5కె రన్ ర్యాలీ ప్రారంభ ప్రదేశంలో వేదిక ఏర్పాటు చేసి నూతన ఓటరు నమోదుపై సందేశం, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, మోబైల్ ఈవిఎంల ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనులు, గిరిజనేతరుల పోడు భూముల పట్టాల జారీకి గ్రామ సభలు నిర్వహించి అట్టి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది పహాణిలో వివరాలను రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధరణిలో దరఖాస్తు చేయించాలని ఆయన అన్నారు. నియోజకవర్గాల వారిగా కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ దరఖాస్తులను వెంటనే పరిశీలన చేసి శాసనసభ్యుల ఆమోదంతో ఆర్డీవోలకు పంపాలని, లబ్ధిదారుల జాబితాను వెంటనే తయారు చేయాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, హౌజింగ్ డిఇ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అధిక లోడ్తో అక్రమ రవాణా

- యంత్రాలతోనే ఇసుక లోడింగ్
- ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న కమిటీ సభ్యులు
- లారీల జోరు ...ప్రజలు బేజారు
- భద్రాచలం పట్టణంలోనూ తగ్గని వేగం
- టియండిసి, రవాణా శాఖ అధికారుల సహకారంతోనే దందా
- బొందల గడ్డ గా మారుతున్న జీవనది..
- లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీ



భద్రాచలం, ఆగస్టు 18, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇసుక అవసరాల కోసం భద్రాచలం ఏజెన్సీలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక ర్యాంపులకు అనుమతులు ఇచ్చింది. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే మరోవైపు మాత్రం ర్యాంపు నిర్వాహకుల అక్రమార్జనకు అక్షయపాత్రలా మారింది. లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు సంపాదించు కోవాలని బినామీ వ్యాపారులు భద్రాద్రి జిల్లా వైపు కన్నేశారు. అవినీతి అధికారులను ప్రసన్నం చేసుకుని తమ పాపపు సొమ్మును వారి హుండీలు నింపుతూ దర్జాగా ప్రభుత్వ ఖజానాను గద్దల తన్నుకుపోతున్నారు. గత 15 రోజులుగా భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా వందలాది లారీలు ఇసుకను తరలిస్తున్నాయి. ఈ లారీల వేగం ఎంతలా ఉందంటే ఏదైనా వాహనం అడ్డొస్తే నుజ్జు నుజ్జు అయ్యేవిధంగా ప్రాణాలు నిమిషంలో గాలిలో కలిసిపోయే విధంగా వేగంగా వస్తున్నాయి. భద్రాచలం ఏజెన్సీ ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది. ఇసుక ర్యాంపుల్లో నిర్వాహకుల పెత్తనం తారాస్థాయికి చేరుకుంటోంది. జీవనదిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతూ బొందల గడ్డగా మారుస్తున్నారు. నదిని పూర్తిగా వారి ఆధీనంలోకి తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపి కోట్లాది రూపాయలు దండుకు పోతున్నారు. అక్రమార్కులు తమ హద్దులు దాటి భారీ గోతులు తీస్తున్నారు. అక్రమ ఇసుకపై వస్తున్న ఆదాయంతో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు కూడా ఈ సంపాదనలో భాగస్వాములు అవుతున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. గతంలో నదుల్లో భారీ యంత్రాలు వినియోగించవద్దని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశించినా ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సహజ సంపద అయిన ఇసుకపై కన్నేసిన అక్రమార్కులు సరిహద్దులు దాటి ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం. కొన్ని ర్యాంపుల్లో వీరు చేస్తున్న అక్రమాలు బయటపడతాయని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా నిబంధనలు అతిక్రమిస్తూ అదనపు బకెట్ల ఇసుకను లారీల్లో ఎత్తుతూ కమీషన్లు వెనుకేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో నష్టం వాటిల్లుతుంది. ఇదంతా టిఎస్ఎండిసి అధికారుల కన్నుల ముందే జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధిక లోడ్తో అతివేగంతో ప్రయాణించే వాహనాలపై రవాణా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం వాహనాల తనిఖీ కూడా చేయటం లేదు దీంతో ఇసుక లారీల వేగానికి పట్టణంలో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంయుక్త అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, అధికారులు డుమ్మా

- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ రేగా కాళిక..



కరకగూడెం, ఆగస్టు 18, (మనం న్యూస్): ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు సర్పంచులు ఆసక్తి చూపకపోవడాన్ని ఎంపీపీ రేగా కాళిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రేగా కాళిక అధ్యక్షతన ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులకు సర్పంచులకు 15 రోజుల ముందుగానే సమాచారం తెలియజేసి సమగ్ర నివేదికతో హాజరుకావాలని తెలిపినప్పటికీ సర్పంచులు అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరు కాని అధికారుల లిస్టు రెడీ చేసి కలెక్టర్కి నివేదిక సమర్పించి వారిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానం చేసిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ. ప్రగతి నివేదికలతో రావాల్సిన అధికారులు సమస్యలపై చర్చించాల్సిన సర్పంచులు సమావేశానికి హాజరు కాకపోవడం అభివృద్ధికి విగాథం కలిగిస్తుందని ఆమె అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు అధికారులకు సమస్యలను తెలియజేసే సమయం లేకపోవడం అత్యంత బాధాకరమని ప్రజా ప్రతినిధులుగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన వారు తీరులో మార్పు లేకపోవడం సభకు అధ్యక్షత వహించడం అత్యంత బాధగా ఉందని ఆమె అన్నారు. సీజనల్ వ్యాధులు వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను కష్టాలను గుర్తించి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం వారి బాధ్యత రాహిత్యానికి అదం పడుతుందని ఆమె అన్నారు. అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు ప్రగతి నివేదికలు పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ, అధికారులు తమ ప్రగతి నివేదికను సమర్పించారు. నీటిపారుదల శాఖ ఏఈ సక్రు మాట్లాడుతూ వట్టి వాగు ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం నాడు ప్రభుత్వ విప్ రేగసేతుల మీదుగా ఉందని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం జడ్పిటిసి కొమరం కాంతారావు కో ఆప్షన్ సభ్యులు సోందు పాషా మాట్లాడుతూ. అధికారులు నివేదికలకే పరిమితం అవుతున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ ఏవో చటర్జీ, నీటిపారుదల శాఖ ఏఈ సక్రు, ఐటీడీఏ ఏ ఈ ప్రసాద్, వైద్యాధికారి కారం మధు, విద్యాశాఖ ఎంఈఓ వీరస్వామి, ఎంపీఓ నరేష్, సర్పంచులు వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాముల పాలిట సింహ స్వప్నం సర్వాయి పాపన్న

- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి వేడుకలు



ఆళ్లపల్లి , ఆగస్టు 18, (మనం న్యూస్): భూస్వాముల పాలిట సింహాస్వప్నం 16వ శతాబ్దంలో మొగల్ సామ్రాజ్యం మలిదశలో దండెత్తిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మర్కోడు గ్రామంలోనీ గౌడ కులస్తులు చిన్న పెద్ద ఆడ మగ అందరూ కలిసి కులదైవమైనటువంటి ఎల్లమ్మ గుడిలో కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాటి చెట్టు ఎక్కే గౌడులు ముస్తాదుకట్టి, మోకు గుజి ధరించి సర్వాయి పాపన్న నినాదాలతో గ్రామంలో ఉత్సవాన్ని తలపించేల ఊరిలోని వాడ వాడ తిరుగుతూ మారుమోగే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బొడ్రాయి దగ్గర బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మర్కోడు గౌడసంఘం పెద్ద తాళ్లపల్లి వెంకన్న చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కాసబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కోడు గ్రామ పెద్ద తాళ్లపల్లి వెంకన్న, ఆళ్లపల్లి మండల వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య తాళ్లపల్లి నవీన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అగ్ర కులాల పెత్తనాన్ని అనిచివేయాలంటే ఒకరితో సాధ్యం కాదని మొత్తం బహుజన కులాలను ఏకం ఏకం చేసి భూస్వాముల వ్యాపారుల గడీలపై కోటలపై దాడి చేసి వారి సంపదను పేదలకు పంచడంతో పాటు గాడిల్లో బందీలుగా మగ్గుతున్న వందలాదిమంది అణగారిన కులాల ప్రజలను విడిపించాడని అన్నారు. మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి జమీందార్ల జాకిర్దారుల అరాచకాలను అడ్డుకున్న వీరుడని అటువంటి వీరుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మన హక్కులకై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఏజెన్సీ గ్రామంలో నివసిస్తున్న గౌడ్లకు ఐదు ఎకరాల భూమిని ఇచ్చి తాటి వనాలను పెంచే విధంగా చూడాలని, వారికి సొసైటీని ఇచ్చి లైసెన్సులో అందజేసి ఏదైనా ప్రమాదం జరిగితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కలిసికట్టుగా పోరాడాలని వారన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు వారు చేస్తున్న కష్టాన్ని పాట రూపంలో రాసిన ముత్తాపురం ఉపాధ్యాయుడు శంకరును ప్రొడ్యూసర్ బైరుప్రసాదను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లపల్లి కృష్ణారి, తాళ్లపల్లి రామ్మూర్తి, రణం నారాయణ, బూర్న రాంబాబు, బసవయ్య, తాళ్లపల్లి నవీన్, తాళ్లపల్లి చిరంజీవి, తాళ్లపల్లి కోటేష్, తాళ్లపల్లి రవి, తాళ్లపల్లి సాయన్న, శ్రీరామ్ సమ్మయ్య, బుర్ర వెంకన్న, తాళ్లపల్లి శేఖర్, చామకూరి ఉప్పలయ్య, తాళ్లపల్లి రవి, గంధసిరి వెంకన్న, తాళ్లపల్లి శ్రావణ్, వగలబోయిన సతీష్, కుర్ర కమల, కొంపెల్లి సాంబయ్య, కోతి శేఖర్, తాళ్లపల్లి నవజీవన్, రావుల వికాస్, బత్తిని అజయ్, పగలబోయిన అశోక్, తాళ్లపల్లి సంతోష్, మందపురి అజిత్, కోతి పవన్, తాళ్లపల్లి ఎల్ల గౌడ్, కోరుకొప్పుల సాగర్, చామకూరి అన్వేష్, అరెళ్ల వేణు, సాయి, రామకృష్ణ, రేసు తిరుమలేష్ రాము, బత్తిని వెంకటేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు నోటు పుస్తకాల వితరణ



ఏన్కూరు, ఆగస్టు 18, (మనం న్యూస్): మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు శ్రీసాయి నరసింహ వేబ్రిడ్జి నిర్వాహకులు మాదినేని బాబురావు, మాదినేని అశోక్ కుమార్ 200 నోట్ పుస్తకాలను సర్పంచ్ చిర్రా రుక్మిణి, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు నోటు పుస్తకాలను అందించినందుకు సర్పంచ్, ఉపసర్పంచ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించటం అభినందనీయమని సర్పంచ్ చిర్రా రుక్మిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు, ప్రవీణ్, రాజు, అమరనేని సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- తహశీల్దార్కు సిపిఎం బృందం వినతి



తిరుమలాయపాలెం, ఆగస్టు 18, (మనం న్యూస్) : మండలంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరు తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్కు వినతి పత్రం అందచేశారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని, గృహలక్ష్మి పథకం కింద తేదీ పొడిగించి అర్హులైన వారందరికీ ఇండ్లు ఇవ్వాలని, సాదా బైనామ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే పట్టా పుస్తకాలు ఇవ్వాలని, దళిత బంధు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ దళిత బంధువులు ఇవ్వాలని కోరారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని బీసీ మైనార్టీ క్రిస్టియన్లకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ లక్ష రూపాయల రుణాలు వెంటనే ఇవ్వాలని, మండలంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఆగిపోయిన అంగనవాడి బిల్డింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, భక్తురామదాసు ప్రాజెక్టు ద్వారా లింకు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, వశ పొంగు వీరన్న, నెరుసుల వెంకటేష్, కొత్తపల్లి వెంకన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, నాగాటి సురేష్, గోపోజి రవి, దాసరి మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



కరకగూడెం ఆగస్టు 18, (మనం న్యూస్): మొగలాయి పాలకుల ఆధిపత్యంపై తిరుగుబాటు చేసిన తెలంగాణ శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలును గౌడ్ కులస్తుల మండల కమిటీ అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు. సర్వాయి పాపన్న మొఘల్ చక్రవర్తుల అరాచక పాలనను ఎదురించి నిలిచిన ధీరుడని వివరించారు. భూస్వామ్యులు, పెత్తందారులను ఎదురించి. బడుగు బలహీనర్గాలకు అండగా నిలిచారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రావుల సోమయ్య,పెద్ద రామలింగం, పణయ్, ముంజల సాయి బాబా, భిక్షపతి, రావుల వేణు, గడిపల్లి రాములు, రవి, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు



బోధన్, ఆగస్టు 18, (మనం న్యూస్): బోధన్ ఉప కమిషనరేట్ పరిధిలోని రుద్రూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఎట్టకేలకు చేదించారు. మండల కేంద్రంలోని సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడి సుమారు 7 తులాల బంగారు నగలు ఎత్తుకుపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిఐ జేయష్ రెడ్డి, రుద్రూర్ ఎస్.ఐ నిరీష్, వర్ని ఎస్.ఐ కృష్ణ కుమార్ ల ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నిందితుడు దుర్గాప్రసాద్ పట్టుకున్నారు. అతని వద్దనుండి చోరి సొత్తు రికవరీ చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని బోధన్ఏ సిపి కిరణ్ కుమార్ అభినందించారు.

## అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించాలి

- ఆర్డీవోకు బిజెపి వినతిపత్రం



బోధన్, ఆగస్టు 18, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బందు, బిసి బంధు, గృహ లక్ష్మీ తదితర పథకాలను అర్హులైన వారికి మాత్రమే అందించాలని కోరుతూ శుక్రవారం బిజెపి నాయకులు బోధన్ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. గత 9 సంవత్సరాల్లో సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకున్న మహిళలు అందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లురి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కురెళ్ళ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలారాజు, నవీపెట్ మండల అధ్యక్షుడు సరీన్, బోధన్ రూరల్ అధ్యక్షులు మనోహర్, సాలూర మండల అధ్యక్షులు ప్రవీణ్, బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్,రెంజల్ వైస్ ఎంపిపి, ప్రధాన కార్యదర్శి వాసు, సూరి, భూమయ్య , నిమ్మ శ్రీనివాస్, కలికోటి కృష్ణ, యోగేష్, శివ, ప్రవీణ్, బాబు, గొనె పోచయ్య, లక్ష్మన్, నవీన్, శివరాజ్, సందీప్, మోహన్ రెడ్డి పటేల్, టప్ప శివ, విజయ్ యాదవ్, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ




ఆర్మూర్, ఆగస్టు 18, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని దేగం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన విగ్రహాన్ని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోతే రామ గౌడ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్లు ముఖ్య అతిళథులుగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన మహాయోధులు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు దేగాం యాదగౌడ్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిసి నాయకులు, గౌడ కులస్తులు, గ్రామస్తులు పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన డాక్టర్ మధు శేఖర్



ఆర్మూర్, ఆగస్టు 18, (మనం న్యూస్): ఆర్మూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బద్దం మధుశేఖర్ సిఎం కెసిఆర్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి వెళ్లిన మధుశేఖర్, తనకు రాష్ట్ర ఇండియన్ ఇనిస్టిట్యూట్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ చైర్మన్‌గా నియమించినందుకు కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బోధన్ ఎమ్మెల్యే షకీల్ దాతృత్వం

- బాధితునికి రూ.50 వేలు ఆర్థిక సహాయం



బోధన్, ఆగస్టు 18, (మనం న్యూస్): నియోజకవర్గంలోని నవీపేట్ మండలం అబ్బాపూర్ తండాకు చెందిన కాట్రోత్ తుక్యా అనే వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి పూర్తిగా ఒక కాలు చేయి పోగొట్టుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షకీల్ అమెర్ బాధితునికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవీయతను చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బాధితుడి తరపున అబ్బాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే



షకీల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, చైర్మన్ అబ్బన్న, బెల్లల్ నర్సింగ్ రావు, అబ్బాపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ల దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశం



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 18, (మనం న్యూస్) : ఆసరా పింఛను దారులు మరణించి వారి స్థానంలో భాగస్వామి ఆసరా పింఛనుకు దరఖాస్తు చేసుకొని ఉంటే ఆ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎంపిడిఓలను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి హాల్లో మండల అభివృద్ధి, మండల పంచాయతీ అధికారులతో ఆసరా పింఛను, గృహలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ప్లాట్ల పంపిణీ, తెలంగాణకు హరిత హారం తదితర సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆసరా పింఛను తీసుకోని వారి జాబితాను డిఆర్‌డిఓ ద్వారా మండల అభివృద్ధి అధికారులకు పంపించడం జరిగిందని, దాని ఆధారంగా ఆయా గ్రామ పంచాయతీల్లో లేదా మున్సిపాల్టీలో మరణించిన ఆసరా పింఛనుదారులను గుర్తించాలని, వారి భాగస్వామి పేరున ఆసరా పింఛను కోసం దరఖాస్తు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను ఎంపిడిఓల స్థాయిలో పరిష్కరించి డిఆర్డీఓకు వారంలోపల పంపించాలని ఆదేశించారు. తెలంగాణకు వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా మన జిల్లాలో 4.2లక్షల మొక్కలు నాటాలని నిర్ధేశించినట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ నుండి 27న 1000 మొక్కలు నాటే విధంగా ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. 2023లో హరిత హారంలో ఇచ్చిన లక్ష్యాలకు అదనంగా 20శాతం మొక్కలు ఆగస్టు 26లోపు పూర్తి చేయాలని సూచించారు. దశాబ్ది సంపద వనాల్లో భాగంగా జిల్లాలో 51వేల మొక్కలు నాటాల్సి ఉందన్నారు. ఇందుకు అనువైన స్థలం ఇరిగేషన్ శాఖ ద్వారా మిగిపోయిన స్థలానిన గుర్తించి సంపద వనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ నెల 15వ. తేదీ వరకు వచ్చిన గృహ లక్ష్మి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రటరీ ద్వారా స్క్రూటీని చేయించి పంపిచంఅలని తెలిపారు. కుల ధృవీకరణ పత్రం లేదా ఆదాయ పత్రం లేదని చిన్న చిన్న కారణాలతో గృహలక్ష్మి దరఖాస్తులను తిరస్కరించవద్దని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తుందని, ఇందు కోసం 5ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతులను గుర్తించి పళ్లతోటల సాగుకు ప్రోత్సహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్ రావు, ఎంపిడిఓ కృష్ణ, జెడ్పీటిసి ఉష, బిసి వెల్ఫేర్ అధికారి జి శ్రీధర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు



హనుమకొండ ఆత్మకూరు, ఆగస్టు 18, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన చూసే ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ పారదర్శక పరిపాలన, అభివద్ధి, సంక్షేమ పథకాలు చూసే పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చెరినవారిలో ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ వంగరి సమ్మయ్య, మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు వంగరి నాగరాజు, కే బిక్షపతి, పోరెడ్డి కష్ణారెడ్డి, పోరెడ్డి రమణారెడ్డి, ఎండి ఇబ్రహీం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రెమిడీ బుచ్చిరెడ్డి, సర్పంచ్ బీరం శ్రీలత రామకష్ణ రెడ్డి, తేనీటి రాజారాంరెడ్డి, కాంతాల కేశవరెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, చిమ్మని బిక్షపతి చోటే, బలభద్ర రవి, పరికి శ్రీను, పి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కనకదుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవం





గరిడేపల్లి/మఠంపల్లి, ఆగస్టు18, మనం న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ కనకదుర్గమ్మ తల్లి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేకపూజలు, అలంకరణ, భోనాలు, మొక్కలు చెల్లించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహించిన కార్యక్రమ మహోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.. కనకదుర్గమ్మతల్లి, ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని, వర్షాలు భాగా కురిసి పంటలు బాగా పండాలన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. మఠంపల్లిలో. మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో రజక వృత్తిదారుల ఆరాధ్యదైవమైన మడేలయ్య గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రేత్యక పూజలు చేశారు. అనంతరం మడేలయ్య గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శాలువ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌నాయకులు, రజకసంఘం నాయకులు, మడేలయ్య ఉత్సవ నిర్వహణ కమిటీసభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాలపురంలో యోగా క్లాసులు ప్రారంభం




హుజూర్‌నగర్, ఆగస్టు 18, మనం న్యూ స్: మండల పరిధిలోని గోపాల పురం గ్రా మంలో శుక్రవారం అనుష్టాన యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతు లను యోగా గురుజీ తమ్మర నర్సింహారెడ్డి, సర్పంచ్ నాగసైదులు ప్రా రంభించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ... ప్రతిఒక్కరికి యో గా అ వసరమని యోగా చేయడం ద్వారా ఎన్నో ప్రయో జనాలు కలుగుతా యన్నారు. యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడి నిజయిం చవచ్చన్నారు. గోపాలపురం గ్రా మంలో ప్రాథ మిక పాఠశాలలో ప్రతిరోజు 7.30-8.30వరకు యోగ శిక్షణ తరగతులు జ రుగుతాయని ఇట్టి అవకాశాన్ని గ్రావ ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హు జూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుం దర్, విన్నపం ఒక పోరాటం అధ్యక్షు రాలు చీకూరి లీలావతి, దరావత్ నవీన్‌నాయక్, శ్రీనివాస్‌చారి, చైతన్య యోగా టీం సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల దీక్షకు భారతీయ విద్యార్థి సేన మద్దతు



బోధన్, ఆగస్టు 18, (మనం న్యూస్): నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు భారతీయ విద్యార్థి సేన మద్దతు తెలిపింది. 14 వ రోజు దీక్షలో భాగంగా శుక్రవారం భారతీయ విద్యార్థి సేన నాయకులు దీక్షలో పాల్గొని కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బివిఎస్ పట్టణ అధ్యక్షుడు కస్ప లింగం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ లేఆఫ్ వెంటనే ఎత్తివేయాలని, కార్మికులకు రావలసిన 93 నెలల బకాయిలను, చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, ఎమ్మెల్సీ కవిత పర్యటన సందర్భంగా కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే లేఆఫ్ ఎత్తివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చింతాకుల లోకేష్ గౌడ్, కార్మికనాయకులు ఎం. రమేష్ బివిఎస్ ఉపాధ్యక్షుడు చిక్కం ప్రవీణ్ ,ఎడపల్లి మండల్ ప్రెసిడెంట్ యోగేష్, ఆకాష్, కార్తీక్, శుభం, రంజిత్ ,శివ ,గణేష్, కార్తీక్, స్వామి,మహేష్ ,సాయి తేజ, అరవింద్ ,లక్ష్మణ్, లోకేష్, భూమేష్, సాయికుమార్, అక్షయ్, దత్త హరి, శేఖర్, రామేశ్వర్, ప్రసాద్ మరియు బివిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన పుట్ట మధు

- పుట్ట మధుకు కతజ్ఞతలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మల్హార్, ఆగస్టు 18, మనం న్యూస్ : అటవీ గ్రామాల దశాబ్దల కల త్వరలోనే నెరవేరునుంది. కిషన్‌రావు పల్లి నుండి భూపాలపల్లికి 7 కిలోమీటర్ల రోడ్డు మార్గానికి ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చాయి. ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం అనునిత్యం కషి చేసిన బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ లకు మండల ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ లీడర్లు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట మధూకర్ కషితోనే ఖమ్మంపల్లి బ్రి డ్జి నిర్మాణం పూర్తయిందని, మల్హార్ మండల మారుమూల గ్రామా లకు పుట్ట మధుతోనే వెలుగులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసి గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ చైర్మెన్ మల్క సూర్య ప్రకాష్ రావు, మండల నాయకులు కోట రవి గౌడ్, వాల యాదగిరి రావు, మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎండి అయుబ్ ఖాన్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు అజ్మీర బాలాజీ నాయక్, సర్పంచులు విజయ నాగేశ్వర్ రావు, సుంకరి సత్యానారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బూడిద సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వాజేడు, ఆగస్టు 18, మనం న్యూస్ : సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు వైద్యాధికారిని జ్ఞానస మొరుమూరు, ప్రగల్లపల్లి ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వాజేడు మండలంలో మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో గల మరుమూరు, ప్రగల్లపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రజా ఆరోగ్య శిబిరం నిర్వహించి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేశారు. ఈ వైద్య శిబిరంలో గర్భ వతులను, జ్వరంతో బాధపడుతున్న వారినీ పరీక్షించి తగు మందులు పంపిణీ చేశారు. వర్షాకాల సమయంలో ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని, ఆరు బయటకు వెళ్ళేటప్పుడు పాములు, పెనవేసుకున్నట్టు తేళ్లు, బారి నుండి రక్షించుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ పాము, తేలు, కాటుకు గురి అయినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ శిబిరంలో బాలింతల ముగ్గురు,, గర్భవతులు ఆరుగురు, క్షయ వ్యాధిగ్రస్తులు ఇద్దరు, మధుమేహం వ్యాధిగ్రస్తులు 12 మంది, రక్తపోటు ఆరుగురికి తగిన మందులు పంపిణీ చేయగా, ఆర్డిటి పరీక్షలు 12 మందికి రక్తపూత సేకరణ9మందికి, వైద్య సేవలను అందించినట్లు హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి తెలియజేశారు

## రేవంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

- సేవాలాల్ సేన

నర్మెట్ట, ఆగస్టు 18, మనం న్యూస్ : గిరిజనులను వర్గీకరణ చేస్తా మంటూ అసందర్భ వాక్యాలు చేసిన ఎంపి టిపిసిసి అధ్యక్షుడు అను ముల రేవంత్ రెడ్డిని పదవి నుండి తొలగించాలని సేవాలాల్ సేన అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్మెట్ట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన, ఆదివాసీ, లంబాడా కులాలను విడదీసి చిచ్చు పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని గిరిజనుల ఐక్యతను అవమానపరచడమేనని అన్నారు. కులాల గురించి అవగాహన లేకుండా మాట్లాడడం ఎస్టీ వర్గీకరణ తేరపైకి తేవడం రాజకీయ కుట్రగా భావించాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, బిక్షపతి, వినోద్, రమేష్, నరసింహ, సాయి, సురేష్, తిరు పతి, సురేందర్ పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో విద్యా రాజధానిగా వనపర్తి

- హైదరాబాద్ తర్వాత అన్నీ విద్యాలయాల ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : వనపర్తి జిల్లాను భవిష్యత్‌లో విద్యా రాజధానిగా నిలిపేందుకు, హైదరాబాద్ తర్వాత అన్నీ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపానికి, బహుజన హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ. జయంతిని పురస్కరించుకొని మంత్రి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థి సమ్మేళనంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు పలు జనరల్ నాలెడ్జ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి నగదు బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి ప్రసంగిస్తూ.. సిఎం కేసిఆర్ సహకారంతో మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, మత్స్య, వ్యవసాయ, మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణలో ఉన్న ఐదు మెడికల్ కళాశాలల్లో మూడు హైదరాబాద్‌లో, ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసినవి రెండు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో పారదర్శక పారిశ్రామిక విధానంతో ఆరు లక్షల పైచిలుకు ఐటి ఉద్యోగాలు ప్రత్యక్షంగా వచ్చాయన్నారు. భవిష్యత్‌లో ఎవ్వరూ ఊహించని కళాశాలలను వనపర్తిలో ఏర్పాటు చేస్తామన్నారు. పేద విద్యార్థులకు అవసరమైన ప్రతి కోర్సు వనపర్తిలో ఏర్పాటు చేయించాలన్న పట్టుదలతో పని చేస్తున్నట్లు చెప్పారు. అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన వారు హార్వర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న వారే అని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు, యువత బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. ఎంచుకునే లక్ష్యం గొప్పగా ఉండాలని, అందుకు అనుగుణంగా పట్టుదలతో పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. సాధించాల్సిన దానికి పేదరికం అడ్డుకాదని.. ఇందుకు నిదర్శనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. ఒకప్పుడు ప్రతి నెలా సర్కారు ఇచ్చే కంట్రోల్ బియ్యం కోసం ఎదురు చూసిన దుస్థితి ఉండేదని వాటినే మహా ప్రసాదం అనుకొని తిని బతికామన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లకు ఇలా పేజీ తిరగేస్తే యాసంగిలో దేశ మంతా 94 లక్షల ఎకరాల్లో వరి సాగయిందని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో 56.40లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఏటా 2.70కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతు బంధు కింద పెట్టుబడి, ఉచిత కరెంటు, సాగునీళ్లు, పండించిన పంట కొనడం రైతుల శ్రమమూలంగా తెలంగాణ ఈ స్థాయికి చేరుకుందున్నారు. వ్యవసాయ రంగం బలోపేతం చేయడంతో ఎరువులు, యంత్రాలు, ఇంధన పరిశ్రమలు, పంటల కోసం ఏర్పాటు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వంటి వాటి ద్వారా లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన 'బహుజన బావుటా' పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ కవి కోయి కోటేశ్వర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, సీనియర్ సమన్వయకర్త రాములు యాదవ్, బిఆర్ఎస్ విద్యార్థి నేత మారెడ్డి నరేష్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజ్, జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, విద్యార్థి నేతలు శ్రావణ్ కుమార్, గిరి, గంగ ప్రసాద్, గంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.







## పార్క్ స్థలం కబ్జా చేస్తే కఠిన చర్యలు

- మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్ హెచ్చరిక



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : పార్క్ స్థలాలను కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అగ్రి గోల్డ్ వెంచర్ పార్క్‌లో వెలసిన అక్రమ ప్లాట్లను మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, కమిషనర్ విక్రమ సింహ రెడ్డి శుక్రవారం తొలగించారు. వెంచర్‌లో పార్క్ కోసం వదిల స్థలంలో నిబంధనలు ఉల్లంఘించి ప్లాట్లు వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని 4వ. వార్డు అగ్రి గోల్డ్ వెంచర్‌లో పార్కు స్థలాన్ని కొందరు రియల్ వ్యాపారులు అక్రమంగా ప్లాట్లు వేసిన విషయాన్ని తెలుసుకొని స్పందించిన మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌లు జెసిబితో తొలగించారు. గతంలో అగ్రి గోల్డ్ సంస్థ వేసిన వెంచర్‌లో మూడు పార్కు స్థలాలు ఉన్నాయని, అందులో ఉన్న ఒక పార్క్ స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా ప్లాట్లు వేశారని తెలిపారు. ఆ ప్లాట్లను జెసిబితో తొలగించినట్లు తెలిపారు. ఎవరైనా పార్కు స్థలాలను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరి వెంట టిపిఎస్ సిబ్బంది సుమన్ తదితరులు ఉన్నారు.

## యువకులు స్వశక్తితో ఎదగాలి

- ఐక్యవేదికల అధ్యక్షులు సతీష్ యాదవ్



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : నేటి యువతీ, యువకులు స్వశక్తితో పైకి ఎదగాలని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలకు వెళ్లాలని ఐక్యవేదికల అధ్యక్షులు సతీష్ యాదవ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ అపోలో ఫార్మసీ పక్క గల్లీలో వెన్నెల 4వ. పాల కేంద్రంను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ. కొందరు నిరుద్యోగులు ఐక్యంగా పని చేస్తూ కొన్ని బ్రాంచ్‌లు ప్రారంభిస్తూ అందరికీ ఆదర్శంగా ఉంటూ స్వశక్తితో పైకి రావాలని సూచించారు. ఇతరులపై ఆధారపకుండా తమ కుటుంబాలను తామే పోషించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న పాల కేంద్రాలను అందరూ ఆశీర్వదించి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు జానంపేట రాములు, సిపిఐ కార్యదర్శి రమేష్, టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మమ్మద్ షఫీ, టిడిపి నాయకులు ఖాదర్, వెన్నెల కేంద్రం అధిపతి భాస్కర్, శ్రీకాంత్, సురేష్, కాంగ్రెస్ యువ నాయకుడు తైలం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో లక్ష్యం మేరకు మొక్కలు నాటుతాం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 26న జరిగే కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో లక్ష్యం మేరకు మొక్కలు నాటుతామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆసరా పింఛను దారుల భాగస్వామికి పింఛను దరఖాస్తుల పరిష్కారం, హరిత హారం, దశాబ్ధి ఉత్సవాల సంపద వనాలు, గృహలక్ష్మి, మైనార్టీ, వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికి లక్ష ఆర్థిక సాయం, రెండో విడత గొర్రెల పంపిణీ, కారుణ నియామకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ.. ఈ నెల 26న జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సంపద వనాలు సైతం గుర్తించిన సైట్‌లల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ ఇప్పటికే 142 యూనిట్లు గ్రౌండింగ్ చేశామని మరో 24 యూనిట్లు రేపటిలోగా వస్తాయని వివరించారు. ఇద్దరు అధికారులను పంపించి వారం రోజుల్లో లక్ష్యం మేరకు గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. మైనార్టీలకు, బిసి కుల వృత్తుల వారికి లక్ష ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారులను గుర్తించి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని త్వరలోనే యూనిట్లు గ్రౌండింగ్ చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకంకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, వాటిని గడువులోగా క్షేత్రస్థాయిలో పరిశీలించి స్క్రూటిని పూర్తి చేస్తామన్నారు. షెడ్యూల్ కులాల వారికి హౌజ్ సైట్ పట్టాల పంపిణీ, ఆసరా పింఛను తీసుకుంటూ మరణించిన వారి జీవిత భాగస్వామికి ఆసరా పింఛన్ ఇచ్చేందుకు వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించి ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, డిఆర్‌డిఓపీడీ నర్సింహులు, పశు సంవర్ధక శాఖ అధికారి, బిసి సంక్షేమ శాఖ అధికారి, డిపిఓ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి, ఆర్డీఓ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

- ఘనంగా పాపన్న 373వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : బహుజనుల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న 373. జయంతి వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఆ రోజుల్లో బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేసిన యోధుడు పాపన్న అని కొనియాడారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరలో పెడుతూ బహుజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, జెడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

**తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు..**

మొఘలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ కొనియాడారు. వరంగల్ జిల్లా(ప్రస్తుతం జనగామ జిల్లా) రఘునాథపల్ల మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ జన్మించారని తెలిపారు. తండ్రి పేరు నాసగోని ధర్మన్న గౌడ్, చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్న దొర అనే వారని, తండ్రి చిన్నతనంలోనే చనిపోయారని, తల్లి స్వర్ణమ్మ అని, అందరూ అతన్ని పాపన్న గౌడ్, పాపన్న దొర అని పిలిచేవారని అన్నారు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించారని, పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి నాయకుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. సర్వాయి పాపన్న జయంతి ఆగస్టు 18న, వర్ధంతి ఏప్రిల్ 2న అధికారికంగా నిర్వహించాలని 2022 అక్టోబర్ 30న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రతి సంవత్సరం ఆ మహనీయుని జయంతి, వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న



- నాగర్ కర్నూల్ మున్సిపల్ ఛైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్

వనపర్తి/నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 18 (మనం న్యూస్) : సబ్బండ వర్గాల ఆశాజ్యోతి శ్రీ సర్వాయి సర్ధార్ పాపన్న గౌడ్ అని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటుందని నాగర్ కర్నూల్ మున్సిపల్ ఛైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ 373వ. జయంతి కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. బహుజనుల ఆత్మగౌరవ పోరాటానికి ఆయన స్ఫూర్తి అని, జమీందారులు, మొఘలాయిలను ఓడించిన ధీరుడు అని కొనియాడారు. సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్నీ వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆ నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమన్నారు. జిల్లా కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి శ్రీధర్, ఎసీస వెల్ఫేర్ అధికారి రామ్‌లాల్, ఎక్సైజ్ సీఐలు పరమేశ్వర్ గౌడ్, ఏడుకొండలు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పక్కీరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్, కో-శాధికారి ప్రసాద్ గౌడ్, కేశవులు గౌడ్, లచ్చయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, సత్యం గౌడ్, బాలరాజ్ గౌడ్, వివిధ కార్యాలయాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



**బహుజన ప్రజానీకానికి ఆదర్శ ప్రాయుడు**

సర్ధార్ సర్వాయి పాపన్న బహుజన ప్రజానీకానికి ఆదర్శ ప్రాయుడని మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ కొనియాడారు. పాలిటెక్నిక్ బంగ్లా ఆవరణంలో శుక్రవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో పాపన్న గౌడ్ జీవిత చరిత్రను చేర్చాలని కోరారు. పాపన్న గౌడ్ స్వయంగా ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని పరిపాలన సాగించిన మొట్టమొదటి తెలుగు తెలంగాణ వీరుడని కొనియాడారు. 12 మంది వీరులతో మొదలైన గెరిల్లా ఉద్యమం 18 లక్షలకు చేరుకొని ఆ నాటి ఔరంగాజేబు, మొఘలుల సామ్రాజ్యాన్ని కుప్పకూల్చిన బహుజన నాయకుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్, బిసి వెల్ఫేర్ అధికారి భీరం సుబ్బారెడ్డి, వనపర్తి మార్కెట్ ఛైర్మన్ రమేష్ గౌడ్, అఖిల పక్ష అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి కృష్ణ, టిడిపి అశోక్, ప్రజా గాయకుడు రాజా రామ్ ప్రకాష్, గంధం నాగరాజు, గౌడ ఉద్యోగ సంఘం నాయకుడు పార్థ సారథి గౌడ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, గౌడ సంఘం సభ్యులు కృపానందం గౌడ్, రామన్ గౌడ్, బి. నరేందర్ గౌడ్, కె. వెంకటేష్ గౌడ్, నర్సన్ గౌడ్, మేఘనాథ్ గౌడ్, దామోదర్ గౌడ్, మధుమోహన్ గౌడ్, ఎల్లా గౌడ్, కృష్ణయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, రాజా గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను మోసం చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం

- మున్సిపాలీ పరిధిలో వార్డు కమిటీల ఎన్నిక
- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, పేద ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేయడమే దాని లక్ష్యమని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని 3, 4, 5, 18, 19, 20, 21వ. వార్డుల్లో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డు కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. అలాగే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన మాటను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 4వేల పింఛన్, రేషన్ షాపుల్లో బియ్యంతోపాటు 9 సరుకులు ఇస్తామని, గ్యాస్ సిలిండర్‌ను రూ. 500కి అందజేస్తామని తెలిపారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, మాజీ పట్టణ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్, అడ్వకేట్, ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాబా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్ ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, ఆసీఫ్, మెంటపల్లి రాములు, గోపాల్‌పేట మండలం రైతు సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, రామ్ రెడ్డి, చెన్నారం పర్వతాలు, అబ్దుల్లా, పిట్టల శ్రీను, వెంకటేష్, గంధం చిట్టెమ్మ, లీలావతి, ద్యారపోగు విజయ్ సేవాదళ్, వెంకటేష్, ద్యారపోగు శివ, ద్యారపోగు శివ శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18, (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని విద్యార్థుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర టూరిజం ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, నక్క రాములు, పెండం నాగన్న యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విరాట్ విధ్వంసం.. సచిన్ 100వ సెంచరీ..

### ఆ 4 మ్యాచ్లు సూపరో సూపర్!

హైదరాబాద్: ఆసియాకప్ 2023 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 12 రోజుల్లో ఈ మినీ ప్రపంచకప్కు తెరలేవనుంది. పాకిస్థాన్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఆసియాకప్ 2023 ఆగస్టు 30 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆసియా దేశాలన్నీ సన్నాహకాలు ప్రారంభించాయి. ఆగస్ట్ 23 నుంచి టీమిండియా బెంగళూరు వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించనుంది. ఈ టోర్నీ ముగిసిన వెంటనే భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనుండటంతో ఆసియా దేశాలన్నీ... ఆసియాకప్ను సన్నాహకంగా వాడుకోనున్నాయి. ఇప్పటికే ఆసియాకప్కు సంబంధించిన బజ్మొదలైంది. 39 ఏళ్ల చరిత్ర కలిగిన ఆసియాకప్లో ఎన్నో మ్యాచ్లు అభిమానుల మనసులను దోచుకున్నాయి. ముఖ్యంగా ఓ ఐదు మ్యాచ్లు ఇప్పటికీ మోస్ట్ మెమోరబుల్గా నిలిచిపోయాయి. వాటిపై ఓ లుక్కేద్దాం.

### 1. విరాట్ కోహ్లి విధ్వంసం..

పాకిస్తాన్తో 2012లో జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. 183 పరుగులు చేసి భారత్కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 339 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్యచేధనలో గౌతమ్ గంభీర్ డకౌటవ్వగా.. సచిన్తో కలిసి కోహ్లి చెలరేగాడు. అసాధారణ బ్యాటింగ్తో మరిచిపోలేని విజయాన్నందించాడు.



### 2. సచిన్ 100వ సెంచరీ..

ఆసియాకప్ 2012లో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు అందుకున్నాడు. బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో 114 పరుగులతో సచిన్ సత్తా చాటాడు. కానీ ఇతర బ్యాటర్లు విఫలమవడంతో టీమిండియా 289 పరుగులకే పరిమితమైంది. అనంతరం బంగ్లాదేశ్ అసాధారణ బ్యాటింగ్తో భారత్ను ఓడించింది. సచిన్ 100 సెంచరీ రికార్డుతో పాటు భారత్పై బంగ్లాదేశ్ విజయం సాధించడంతో ఈ మ్యాచ్ చరిత్రలో నిలిచిపోయింది.

### 3. ఆఖరి బంతికి సిక్స్..

భారత్తో జరిగిన 1986 ఆసియాకప్ ఫైనల్లో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ జావెద్ మియాందాద్ ఆఖరి బంతికి సిక్స్ బాది విజయాన్నందించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 236 పరుగులే చేసింది. సునీల్ గవాస్కర్ 92 పరుగులతో రాణించగా.. దిలీప్ వెంగ్సర్కార్(50) హాఫ్ సెంచరీతో రాణించాడు. లక్ష్యచేధనలో భారత బౌలర్లు చెలరేగడంతో పాక్ తడబడింది. కానీ టెర్రరిస్ట్ దావుద్ ఇబ్రహీం బామ్మర్ది అయిన జావెద్ మియాందాద్ అసాధారణ బ్యాటింగ్తో కడవరకు పోరాడాడు.

# గంభీర్ సంచలన నిర్ణయం..

### లక్నో సూపర్ జెయింట్స్కు భారీ షాక్..!

ఐపీఎల్ ఫ్యాన్స్కు షాకింగ్ న్యూస్. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) మెంటార్ గౌతమ్ గంభీర్.. ఈ ఫ్రాంచైజీని వదిలేస్తున్నాడట. ఈ ఫ్రాంచైజీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఇటీవలే ఈ టీంను వదిలేశాడు. దీంతో అతని స్థానంలో ఆసీస్ మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ను లక్నో యాజమాన్యం తీసుకుంది. అలాగే తాజాగా మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ను తమ స్ట్రాటజిక్ కన్సల్టెంట్గా నియమించుకుంది. ఇలాంటి సమయంలో వచ్చే ఐపీఎల్కు ముందే గంభీర్ ఈ ఫ్రాంచైజీని వదిలేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కోచింగ్లో గంభీర్కు దక్కిన మొదటి పెద్ద జాబ్ ఎల్ఎస్జీ మెంటార్ అనే చెప్పాలి. 2022లో ఈ టీం జర్నీ మొదలైనప్పటి నుంచి గంభీర్.. లక్నో ఫ్రాంచైజీతోనే ఉన్నాడు. టీం కెప్టెన్ కేఎల్ రాహుల్ తదితరుల కంటే గంభీర్ ప్రెజెన్స్ ఈ టీంలో ఎక్కువగా కనిపించేది. ఆడిన రెండు ఐపీఎల్ సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంతో ఈ టీం ఫ్యాన్ బేస్ కూడా బాగా పెరిగింది. కానీ రెండు సార్లూ ఈ టీం ఫైనల్ చేరకుండానే వెనుతిరిగింది. ఇక తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం లక్నో టీం మేనేజ్మెంట్, గంభీర్ మధ్య పరిస్థితి బాగలేదని తెలుస్తోంది. దీంతో గంభీర్ కూడా ఈ ఫ్రాంచైజీని వదిలేసి వెళ్లిపోయే పరిస్థితి తలెత్తిందట. ఆండీ ఫ్లవర్ వెళ్లిపోయి నెల రోజులు తిరగకముందే గంభీర్ కూడా వెళ్లిపోవడానికి రెడీ అవడం ఆ టీం వాతావరణాన్ని ఇబ్బంది పెట్టేలా ఉందట. 'ఆండీ ఫ్లవర్ తర్వాత గౌతమ్ గంభీర్ ఈ ఐపీఎల్ ఫ్రాంచైజీని వదిలేస్తున్నాడు. ఈ విషయంలో ఇంతకు మించి ఏం చెప్పలేం' అని లక్నో టీంకు చెందిన ఒక వ్యక్తి తెలిపాడు. అంతేకాదు, ఇప్పుడు టీంతో చేరిన ఎమ్మెస్కే ప్రసాద్ తో గతంలో గంభీర్కు గొడవలు ఉన్నాయి. ఇది కూడా గంభీర్ నిష్క్రమణకు ఒక కారణం అయ్యుండొచ్చని తెలుస్తోంది.



# 277 కిలోమీటర్లు పరుగెత్తిన కోహ్లి!

హైదరాబాద్: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి అంతర్జాతీయ క్రికెటర్గా 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. సరిగ్గా పదిహేను ఏళ్ల క్రితం ఇదే రోజు(2008 ఆగస్టు 18) శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్తో అంతర్జాతీయ క్రికెట్లోకి కోహ్లి ఎంట్రీ ఇచ్చాడు. అప్పటికే అండర్ 19 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కోహ్లి.. అరంగేట్ర మ్యాచ్లో 12 పరుగులు మాత్రమే చేసి దారుణంగా విఫలమయ్యాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ గాయపడటంతో ఓపెనర్గా బరిలోకి దిగిన కోహ్లి అభిమానుల అంచనాలను అందుకోలేకపోయాడు. దాంతో అతనిపై విమర్శల వర్షం కురిసింది. ఆ సిరీస్లో వరుసగా మూడు మ్యాచ్లో విఫలమైన అతను.. నాలుగో మ్యాచ్లో కీలక హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఆ తర్వాత సీనియర్ ఆటగాళ్ల గైర్హాజరీలో ఆడుతూ జట్టులో కొనసాగాడు. 2009లో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో గాయం కారణంగా యువరాజ్ సింగ్ తప్పుకోవడంతో కోహ్లికి తుది జట్టులో చోటు దక్కింది. ఆ మ్యాచ్లో గౌతమ్ గంభీర్తో కలిసి అసాధారణ బ్యాటింగ్ చేసిన కోహ్లి.. కెరీర్లో తొలి శతకాన్ని అందుకున్నాడు. అతని ఆటకు ముగ్దుడైన గంభీర్.. ఈ మ్యాచ్లో తనకు వచ్చిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాన్ని కోహ్లికి అందజేశాడు. ఆ క్షణం నుంచి కోహ్లికి తిరుగులేదు. మైదానంలో కాస్త దూకుడుగా ఉంటూ విమర్శలపాలైనా.. 2012 తర్వాత కొత్త కోహ్లిని తలపించాడు. పూర్తిగా ఫిట్నెస్పై ఫోకస్ పెట్టిన కోహ్లి.. భారత జట్టులో ఫిట్నెస్ విప్లవాన్ని తీసుకొచ్చాడు.



# తెలుగోడికి అన్యాయమే!

హైదరాబాద్: ఆసియాకప్ 2023 ఆడే టీమిండియాపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఓవైపు సీనియర్ ఆటగాళ్ల గాయాలు.. మరోవైపు యువ ఆటగాళ్ల నుభవరాహిత్యం.. ఇంకోవైపు లెఫ్ట్ రైట్ కాంబినేషన్..టీమిండియా మేనేజ్మెంట్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. సీనియర్ ఆటగాళ్లు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా తీవ్ర గాయాలతో చాలా రోజులుగా టీమిండియాకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే.రోడ్డు ప్రమాదానికి గురైన రిషభ్ పంత్ పూర్తిగా కోలుకోకపోగా.. జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీకి సిద్ధమయ్యాడు. మరికొద్దిసేపట్లో ఐర్లాండ్తో జరిగే తొలి టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఫిట్నెస్పై రోజుకో వార్త హల్చల్ చేస్తోంది. ఈ ఇద్దరు ఇంకా కోలుకోలేదని, ఆసియాకప్ బరిలోకి దిగరని ఇన్నాళ్లు ప్రచారం జరగగా.. అంతలోనే ఈ ఇద్దరు ఫిట్ అయ్యారని మరో వార్త బయటకు వచ్చింది.అయ్యర్ ఫిట్నెస్పై అనుమానాలున్నా.. రాహుల్ బరిలోకి దిగుతాడనే ప్రచారం జరుగుతోంది. మరో వైపు సీనియర్ ఆటగాళ్లు మాత్రం ఈ ఇద్దర్నీ పక్కనపెట్టాలని సూచించారు. చాలా రోజులుగా జట్టుకు దూరంగా ఉండి.. గాయాల నుంచి ఇప్పుడే కోలుకున్న ఈ ఇద్దరి కన్నా సత్తా చాటుతున్న యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా లెఫ్టాండర్ అయిన తిలక్ వర్మకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. టీమిండియా నాలుగో స్థానానికి అతను సరైనోడని, యువరాజ్ సింగ్ లోటు తీర్చగలడని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా టాపార్డర్ బ్యాటర్లంతా రైట్ హ్యాండ్ బ్యాటర్లేనని.. టాప్-3లో ఒక్కరైనా లెఫ్టాండర్ ఉంటే ప్రత్యర్థి బౌలర్లు ఇబ్బంది పడతారని సూచిస్తున్నారు.కానీ టీమ్మేనేజ్మెంట్ మాత్రం ఈ సూచనలను బేఖాతరు చేసినట్లు తెలుస్తోంది. శ్రేయస్ అయ్యర్ అందుబాటులో లేకుంటే సూర్యకుమార్ యాదవ్ను తీసుకోవాలనుకుంటోంది.



### మామన్నన్ సక్సెస్ మీట్లో స్పెషల్

# అట్రాక్షన్గా కీర్తి సురేశ్..

ఉదయనిధి స్టాలిన్, లెజెండరీ కమెడియన్ వడివేలు లీడ్ రోల్స్లో నటించిన చిత్రం మామన్నన్. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో డైరెక్టర్ మారి సెల్వరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ ఫీమేల్ లీడ్ రోల్లో నటించింది. జూన్లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగులో కూడా విడుదల కాగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మామన్నన్ మేకర్స్ నిర్వహించిన 50 డేస్ సెలబ్రేషన్స్లో కీర్తిసురేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీబ్రాను పోలిన చారలతో డిజైన్ చేయబడ్డ చీరకట్టులో ఈవెంట్కే స్పెషల్ అట్రాక్షన్గా నిలిచింది. అందానికే అసూయ పుట్టేలా కనిపిస్తున్న మహానటి ట్రెడిషనల్ లుక్ నెట్టింటిని షేక్ చేస్తోంది. మామన్నన్ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటించగా.. తన యాక్టింగ్తో సినిమా సక్సెస్లో కీలక పాత్ర పోషించాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్పై ఎం షెంగబాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మించారు. ఈ మూవీకి ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు.

మనం సినిమా
manamcinema

# మంచు విష్ణు వంద కోట్ల సినిమా షురూ..!

తెలుగు సినిమా ఒక పుస్తకమైతే అందులో మోహన్ బాబుకి ఓ పేజీ ఖచ్చితంగా ఉంటుంది. నటుడిగా, నిర్మాతగా టాలీవుడ్ ప్రస్థానంలో ఆయనొక శిఖరం. ఇప్పటికిప్పుడు టాలీవుడ్ బెస్ట్ పర్ఫార్మర్ల లిస్ట్ తీస్తే అందులో మోహన్బాబు పేరు ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. అంతటి మేటి నటుడి వారసులుగా ఎంట్రీ ఇచ్చిన విష్ణు, మనోజ్లు మాత్రం అనుకున్న స్థాయిలో నిలదొక్కుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మనోజ్ సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చినా.. విష్ణు మట్టుకు ఎప్పటికప్పుడు కొత్త సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తూనే ఉన్నాడు. ఇటీవలే విష్ణు నటించిన జిన్నా విడుదలై మంచి రివ్యూస్ తెచ్చుకు ంది. కానీ కమర్షియల్గా భారీ ఫ్లాప్ను మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు విష్ణు మార్కెట్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇలాంటి టైమ్లో విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ను మొదలు పెట్టాడు. ఏన్నో ఏళ్లుగా కలలు కంటున్న కన్నప్ప సినిమాను శుక్రవారం అధికారికంగా లాంచ్ చేశాడు. సాక్షాత్తు శివుడు సన్నిధైన శ్రీకాళహస్తిలో పూజా కార్యక్రమాలతో ఘనంగా సినిమాను ప్రారంభించారు. మహాభారతం టెలివిజన్ షోకు దర్శకత్వం వహించిన ముకేష్ కుమార్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమా గ్రాండియర్ స్కేల్లో దాదాపు వంద కోట్ల భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న



సమాచారం. మైథలాజికల్ కాన్సెప్ట్తో వస్తున్న ఈ సినిమాను మోహన్బాబు నిర్మిస్తున్నాడు. పరచూరి గోపాలకృష్ణ, సాయిమాధవ్ బుర్ర, తోట ప్రసాద్ వంటి మేటి రచయితలు ఈ సినిమాకు పని చేస్తున్నారు. విజువల్స్ పరంగానూ, టెక్నికల్ పరంగానూ ఈ సినిమాను హై స్టాండర్స్లో రూపొందిస్తున్నారట. ఈ సినిమాలో భక్త కన్నప్ప గొప్పతాన్ని ఈ తరానికి చూపించబోతున్నారట. శ్రీవిష్ణుకు జోడీగా టైగర్ నాగేశ్వరరావు బ్యూటీ నుపూర్ సనన్ నటిస్తుంది. మణిశర్మ, స్టీఫెన్ దేవాసి వంటి స్టార్ క్రూ ఈ సినిమాలో భాగం కానుంది. వీలైనంత త్వరగా షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది సినిమాను రిలీజ్ చేయాలని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తుంది.

# దానికి ఓకే అంటే ఛాన్స్ ఇస్తా అన్నాడు : రెజీనా

చెన్నై సొగసరి రెజీనా కసాండ్రాకు తెలుగులోనూ మంచి పాపులారిటే ఉంది. కొత్త జంట, పవర్, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ ఇలా ఒక దశలో బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టింది. అయితే ఈ అమ్మడి క్రేజ్ టైర్2 హీరోల వరకే పరిమితమైంది. దగ్గరదగ్గరిగా రెండు దశాబ్దాల పాటుగా ఇండస్ట్రీలో ఉంటున్న ఒక్క స్టార్ హీరోతో కూడా ఈ బ్యూటీ జత కట్టలేకపోయింది. అయితే మిడ్ రేంజ్ హీరోలకు మాత్రం మంచి ఆప్షన్లా మారింది. ఈ మధ్య కాలంలో తెలుగులో అడపదడపాగా సినిమాలు చేస్తుంది కానీ.. తమిళంలో మాత్రం వరుస ప్రాజెక్ట్లతో తీరిక లేకుండా గడుపుతుంది. ఇక ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సైతం క్యాస్టింగ్ కౌచ్కు గురయ్యానని పేర్కొంది. ఇండస్ట్రీకి వచ్చిన మొదట్లో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఓ వ్యక్తి కాల్ చేసి అడ్జెస్ట్మెంట్కు ఓకే అంటే ఛాన్స్ ఇస్తా. ఆ వెంటనే షూటింగ్ కూడా మొదలుపెడదాం అని అన్నట్లు రెజీనా చెప్పింది. అయితే అప్పుడు తనకు అడ్జెస్ట్మెంట్ అంటే ఎంటో తెలీదని, తన మేనేజర్ను అడిగితే అసలు విషయం చెప్పాడని వెల్లడించింది. ఇది జరిగి పది సంవత్స రాలైందని, మళ్లీ అలాంటి అనుభవం ఎప్పుడూ తనకు ఎదురు కాలేదని రెజీనా చెప్పుకొ చ్చింది. ఇక ప్రస్తుతం రెజీనా ఓ వైపు సినిమాలు, మరోవైపు వెబ్ సిరీస్లతో బిజీ బిజీగా గడుపుతుంది. ఇటీవలే ఈ బ్యూటీ నటించిన శాకినీ డాకినీ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో మ్యాగీ అంటూ ఈ అమ్మడు చేసిన కామెంట్స్ టాలీవుడ్లో పెద్ద ఎత్తున వైరల్ అయింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.